కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : సోమవారం, 6 మే 2024
సంపుటి: 14, సంచిక: 31, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఏపీ డీజీపీ బదిలీ

### సీఎస్‌కు ఎన్నికల కమిషన్ ఆదేశాలు



**అమరావతి మే 5 (నిఘా న్యూస్):** ఏపీ డీజీపీపై బదిలీ వేటు వేసింది ఈసీ. విధుల నుంచి వెంటనే రిలీవ్ కావాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి బాధ్యతలు *మిగతా2లో..*

### ఈనెల 6, 8న... ఏపీలో ప్రధాని ఎన్నికల ప్రచారం



2

## దేశవ్యాప్తంగా... తెలంగాణ హామీల అమలు

**బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుంది**

**రాజ్యాంగాన్ని మార్చడం అంటే రిజర్వేషన్లను ఎత్తివేయడమే**

**మోడీ తన మిత్రులకు ఇచ్చిన 16 లక్షల కోట్లతో 25 కోట్ల మందికి ఉపాధి ఇవ్వచ్చు**

**ఉపాధి హామీ కింద 400 దినసరి కూలీ ఇస్తాము**

**నిర్మల్‌లో నిర్వహించిన జన జాతర సభలో రాహుల్ గాంధీ**





*నిర్మల్ మే 5 (నిఘా న్యూస్): తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు జోరందుకున్నాయి. ఈసారి అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ ముమ్మర ప్రచారం నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా మారి రోడ్ షోలు, బహిరంగ సభలు నిర్వహిస్తుండగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా రంగంలోకి దిగారు. నిర్మల్‌లో నిర్వహించిన జన జాతర సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సభలో ప్రసంగించిన రాహుల్ దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ కీలక వ్యాఖ్యలు* *మిగతా2లో..*



## అమరావతియే... ఆంధ్ర రాజధాని

### కేంద్రంలో కూటమికి ప్రధాని అభ్యర్థి కరువు

**జగన్ అవినీతి కారణంగా పోలవరం ఆలస్యం**

**తిరుపతిలో వెంకటేశ్వర స్వామి పవిత్రతను కాపాడుతాం**

**ఏపీలో చంద్రబాబు, కేంద్రంలో మోదీ వస్తే రెండేళ్లలో పోలవరం పూర్తి**

**అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాము**

**వైసిపి గూండాగిరీని అంతం చేసేందుకే తెదేపా జనసేనతో కూటమి**

**ఆంధ్రాలో భూ మాఫియాను అంతం చేయడం ఖాయం**

**ఏపీలోని ధర్మవరంలో అమిత్ షా ప్రసంగం**



**ధర్మవరం మే 5 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో గూండాగిరీని అంతం చేసేందుకే తెదేపా, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడ్డామని భాజపా అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. అవినీతి వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించుతామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో భాజపా అభ్యర్థి సత్యకుమార్‌కు మద్దతుగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. తెదేపా అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి పరిటాల సునీతతో పాటు కూటమి ముఖ్యనేతలు పాల్గొన్నారు. అమిత్‌షాకు చంద్రబాబు పుష్పగుచ్ఛం ఇచ్చారు. అనంతరం శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆ తర్వాత అమిత్‌షా కూడా చంద్రబాబును శాలువాతో సత్కరించారు. ఆంధ్రాలో భూ మాఫియాను అంతం చేసేందుకు, అమరావతిని మళ్లీ రాజధానిగా ఏర్పాటు చేయడానికే కూటమిగా ఏర్పడ్డాం. తిరుపతి వెంకటేశ్వరస్వామి పవిత్రతను కాపాడతాం. తెలుగు భాషను రక్షిస్తాం. జగన్ రెడ్డీ *మిగతా2లో..*



## బీజేపీ ఊహలు...గ్యాస్ బుడగల్లా పేలిపోక తప్పదు

### సీపీఎం జాతీయ నాయకురాలు బృంధాకారత్



*శ్రీకాకుళం మే 5 (నిఘా న్యూస్): సీపీఎం జాతీయ నాయకురాలు బృంధాకారత్ బీజేపీ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో భారతీయ జనతా పార్టీ ఊహలు గ్యాస్ బుడగలాగా ఉన్నాయని ఎంతో ఎత్తుకు ఎగిరి గ్యాస్ బుడగ చివరకు పేలిపోతుందని సీపీఎం జాతీయ నేత బృంధాకారత్ అన్నారు. శ్రీకాకులంలో ఆమె మాట్లాడుతూ భారతదేశంలో జరిగిన మొదటి రెండు విడతల ఎన్నికల్లో ఎన్డీఏ* *మిగతా2లో..*

## తమలపాకులు తినడం.. తిట్ల పురాణం ఆ ఎంపీ ఘనత

**ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే**

**హుజురాబాద్ లో దళితులందరూ సంపన్నులు అయ్యారు**


**హుజురాబాద్ ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అధినేత**



*వీణవంక మే 5 (నిఘా న్యూస్) కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా* *మిగతా2లో..*

## అయోధ్యలో ప్రధాని మోడీ రోడ్డు షో

### రేపటి తరం పిల్లల భవిష్యత్తుకు పునాదులు నిర్మిస్తున్నాం



*అయోధ్య, మే 5 (నిఘా న్యూస్): ప్రధాని నరేంద్రమోడీ ఉత్తర్ ప్రదేశ్‌లో ప్రచారం నిర్వహించారు. మరోసారి ప్రతిపక్ష ఇండియా కూటమిని, వంశపారంపర్య రాజకీయాలను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష కూటమి వారి సొంత కుటుంబ ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని, తాము మాత్రం దేశం తరువాతి తరాల మంచి భవిష్యత్తు నిర్మించడానికి పనిచేస్తున్నామని ప్రధాని మోడీ అన్నారు. ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ని ప్రస్తావిస్తూ 'మాకు పిల్లలు లేరు, మీ పిల్లల కోసం పనిచేస్తున్నాం" అని* *మిగతా2లో..*

### సెక్స్ స్కాండల్ కేసులో... రేవణ్ణ బాధితులకు ప్రభుత్వ సాయం

**కర్ణాటక సర్కార్ కీలక నిర్ణయం**



బెళగావి మే 5 (నిఘా న్యూస్) మాజీ ప్రధానమంత్రి హెచ్‌డీ దేవెగౌడ మనవడు, ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల కేసులో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేవణ్ణ చేతిలో లైంగిక వేధింపులకు గురైన బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. బెళగావిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ఆ రాష్ట్ర ఇంఛార్జ్ రణ్‌దీప్ సుర్జేవాలా *మిగతా2లో..*



### పోస్టల్ బ్యాలెట్లకు... 7,8 తేదీల్లో మరో అవకాశం

**విజయనగరం మే 5 (నిఘా న్యూస్):** ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకొనేందుకు ఈ నెల 7,8 తేదీల్లో మరో అవకాశం కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ప్రకటించారు. ఆయన ఆదివారం విజయనగరంలో పర్యటించారు. జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూ గురజాడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను సందర్శించారు. ఓటింగ్‌కు చేసిన ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్‌లు, క్యూలైన్లు, పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఓటర్లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఏర్పాపై ఓట్లరు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి వివరించారు. ఈ సందర్భంగా సీఈవో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగికీ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జాబితాలో పేర్లు లేనివారు, ఓటు కోసం ధరఖాస్తు చేసుకోని వారు సైతం తమ ఎన్నికల డ్యూటీ ఆర్డర్, గుర్తింపు కార్డును సంబంధిత ఫెసిలిటేషన్ *మిగతా2లో..*

### కుంభ కోణాల నిలయం కాంగ్రెస్

**ప్రపంచం ముందు పాకిస్థాన్‌ను దోషిగా నిలబెట్టాం : కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్ మే 5 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ హయాంలో దేశంలో అనేక కుంభకోణాలు జరిగాయని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అవినీతి రహిత ప్రభుత్వం రావాలని ప్రజలు 2014లో మోదీకి ఓటేశారని చెప్పారు. ప్రధానిగా ఆయన బాధ్యతలు చేపట్టే సమయానికి దేశంలో అనేక సమస్యలు ఉండేవన్నారు. కాంగ్రెస్ చేసిన అన్యాయాలు, అక్రమాలు, అవినీతి, బంధుప్రీతిని భాజపా సరిదిద్దిందని చెప్పారు. అవినీతి ఆరోపణ లేకుండా తొమ్మిదిన్నరేళ్లు పరిపాలించినట్లు తెలిపారు. తమ *మిగతా2లో..*



### జగనన్న పాలనలో మూడు కబ్జాలు ఆరు సెటిల్మెంట్లు

**ఇదీ వైకాపా పాలన: పవన్ కల్యాణ్**

**కాకినాడ మే 5 (నిఘా న్యూస్):** తుని వైకాపా పాలన మూడు కబ్జాలు ఆరు సెటిల్మెంట్‌లుగా ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లా నిర్వహించిన వారాహి విజయభేరి సభలో ఆయన ప్రసంగించారు. వైకాపా వ్యతిరేక ఓటు చీలకూడదనే కూటమిగా వస్తున్నామని, రాష్ట్రంలో కూటమి అభ్యర్థుల్ని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఉద్యోగులకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. " మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్లుగా ఏడాదికి 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగభృతి కింద నెలకు రూ.3 వేల ఆర్థిక సాయం చేస్తాం. కాలుష్య రహిత పరిశ్రమలు స్థాపిస్తాం. తుని నుంచి విశాఖకు లోకల్ రైలు సదుపాయం కల్పిస్తాం. తునిలోని వంద *మిగతా2లో..*

### ల్యాండ్ టైటిల్ యాక్ట్‌కు టీడీపీ మద్దతు

**ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి**



**అమరావతి మే 5 (నిఘా న్యూస్):** ల్యాండ్ టైటిల్ యాక్ట్ పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు. 2019 జూలై 29 న అసెంబ్లీలో ల్యాండ్ *మిగతా2లో..*

## ఏపీ డీజీపీ బదిలీ

(మొదటిపేజీ తరువాయి)
అప్పగించకూడదని సీఎస్ కు తెలిపింది. రేపు ఉదయం 11 గంటల లోపు కొత్త డీజీపీని నియమించేలా నియామక పత్రాలు పంపాలని సీఎస్ జవహర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. అప్పటి వరకు కింది స్థాయి అధికారిని తాత్కాలికంగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ముగ్గురు డీజీ ర్యాంకు ఉన్న అధికారుల పేర్లతో ఒక ప్యానల్‌ను సిద్ధం చేయాలని సీఎస్‌కు తెలిపింది. 1992 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి 2022 ఫిబ్రవరి నుంచి ఏపీ డీజీపీగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఈయన పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఏపీలో క్రైం రేటు చాలా వరకు అదుపులోకి వచ్చిందని గతంలో చాలా కథనాలు వెలువడ్డాయి. ఏపీ, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక జోన్లలో విధులు నిర్వహించారు. ఎస్పీ (విజయవాడ రైల్వేస్), డీసీపీ (హైదరాబాద్ ఈస్ట్ జోన్), విజయవాడ పోలీస్ కమిషనర్, స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ, ఐజీ (విశాఖపట్నం జోన్) వంటి పలు ప్రాంతాల్లో పనిచేశారు. రాష్ట్ర ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ రాజేంద్రనాథ్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా కూడా అదనపు బాధ్యతలు నిర్వహించారు. గతంలో డీజీపీ గౌతం సవాంగ్ బదిలీ అయిన తరువాత కొత్త డీజీపీగా కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

## దేశవ్యాప్తంగా... తెలంగాణ హామీల అమలు

(మొదటిపేజీ తరువాయి)
చేశారు. రాజ్యాంగాన్ని మార్చడం అంటే రిజర్వేషన్లను ఎత్తివేయడమేనని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తన మిత్రుల కోసం రూ. 16 లక్షల కోట్ల నిధులను మాఫీ చేశారంటూ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. 16 లక్షల కోట్లతో 25 కోట్ల మందికి ఉపాధి కల్పించవచ్చని రాహుల్ గాంధీ వివరించారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో ఇచ్చిన హామీలను దేశమంతా అమలు చేస్తామని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి మహిళ అకౌంట్లో ఏడాదికి రూ. లక్ష వేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. దేశంలోని నిరుద్యోగులను మోదీ పట్టించుకోలేదని విమర్శించారు. తాము అధికారం లోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాన్ని హక్కుగా మారుస్తామన్నారు. కేంద్రం లోని 30 లక్షల ఖాళీలను వెంటనే భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ లో పోడు భూముల సమస్యను త్వరలోనే తీరుస్తామన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ ఆదివాసుల్ని సర్వనాశనం చేసిందన్నారు. ఉపాధి హామీ కింద రోజు కు రూ.400 దినసరి కూలీ ఇస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశంలో కులగణన చేసి తీరుతామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## బీజేపీ ఊహలు... గ్యాస్ బుడగల్లా పేలిపోక తప్పదు




(మొదటిపేజీ తరువాయి)
కూటమి పరిస్థితి గ్యాస్ బుడగ వలే ఉందన్నారు. మోడీ కలలు కలలయ్యాయని.. గ్యాస్ బుడగ వలె పేలిపోయాయని.. భారతదేశ ఓటర్లు మోడీ కలలు కలలుగానే మిగిల్చారని విమర్శించారు. బీజేపీ నేతలు అంతా తీవ్ర నిరుత్సాహంలో ఉన్నారన్నారు. భారతదేశ ప్రధాని అయిన మోడీ మైనార్టీలను టార్గెట్ చేస్తూ మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందన్నారు. భారతదేశ ప్రధానులలో ఇంత దారుణంగా ఏ ప్రధాని ఇంతవరకు మాట్లాడలేదన్నారు.

భారత ప్రధాని మీద ఢిల్లీలో కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ ఫైల్ చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఢిల్లీ కమిషనర్ ఇంతవరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటే ప్రతి పౌరుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న రెండు పార్టీలు.. వైసీపీ, టీడీపీ, బీజేపీతో చేతులు కలపడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళినప్పుడు నోటికి ఫెవికాల్ రాసుకొని వెళ్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ఎంపీలు ఆంధ్రప్రదేశ్ కోసం ఢిల్లీలో ఒక మాట కూడా మాట్లాడ లేదన్నారు. భారతదేశం మొత్తం మీద బీజేపీ టైర్ పంచర్ అయిపోయిందని పంచరైన టైరు తో బీజేపీ ఆంధ్రప్రదేశ్ కు వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో టీడీపీపార్టీ చంద్రబాబు నాయుడు బీజేపీకి స్టెప్నీలా పనిచేస్తున్నారని విమర్శించారు. సీపీఐ, సీపీఎం పార్టీలు కాంగ్రెస్ తో కలిసి ఆంధ్రప్రదేశ్లో ముందుకు వెళ్తున్నాయని స్పష్టం చేశారు.

## తమలపాకులు తినడం.. తిట్ల పురాణం ఆ ఎంపీ ఘనత

(మొదటిపేజీ తరువాయి)
కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు ఆంధ్రా పేపర్లు ఉద్యమాన్ని కింద మీద చేశారని ఆరోపించారు. వాళ్ళు అడిగితే ఒకటే మాట చెప్పినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వెళుతున్నా తెలంగాణ రాష్ట్రంతో తిరిగి వస్తానని చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పేద ప్రజల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామని తెలిపారు. ప్రపంచంలో రైతు బంధు అనే పథకాన్ని తెలంగాణలో ప్రవేశపెట్టామన్నారు. మళ్ళీ అధికారంలోకి వస్తే రైతు బంధు మరో వెయ్యి పెంచుదాం అనుకున్నామని కేసీఆర్ తెలిపారు. దళిత బంధు పథకంతో తెలంగాణలోనే హుజూరాబాద్ లో దళితులు సంపన్నులు అయ్యారని పేర్కొన్నారు. హుజూరాబాద్ నియోజక వర్గానికి దోఖాలేదు ఇది టెంపరరీ సెట్ బ్యాక్ అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పీఎం నరేంద్ర మోడీ కూడా అసూయ పడే పెట్టుబడులు వచ్చాయన్నారు. నాలుగైదు నెలల్లో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం కోసవెల్లె పరిస్థితి లేదని విమర్శించారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కేసీఆర్ తెలిపారు. ఇంత తొందర వ్యవస్థ ట్రాక్ ఎందుకు తప్పింది ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకుల ఫలితమేనని ఆరోపించారు. గోదావరి నీళ్ల కర్ణాటకకు ఇస్తా అన్న ఇప్పుడున్న ముఖ్యమంత్రి సప్పుడు చేయడం లేదని దుయ్యబట్టారు. తెలంగాణలో మన ప్రభుత్వం లేనందుకు కేంద్రంలో మన ఎంపీలను గెలిపించండని కేసీఆర్ కోరారు. గతంలో ఉన్న కరీంనగర్ ఎంపీ తమలపాకు నమలడం తిట్ల పురాణం తప్పితే చేసిందేమీ లేదని విమర్శించారు. బస్సు యాత్రకు వచ్చిన ఆదరణ చూసి 48 గంటలు తన ప్రచారం ఆపారన్నారు. ఎంపీ ఎన్నికల తరువాత హుజూరాబాద్ నియోజక వర్గానికి వచ్చి అందరితో కలిసి పండుగ చేసుకొందామని కేసీఆర్ తెలిపారు.

# అమరావతియే... ఆంధ్ర రాజధాని



(మొదటిపేజీ తరువాయి)
గుర్తుంచుకో భాజపా ఉన్నంత వరకూ తెలుగు భాషను అంతం కానివ్వం. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరానికి జాతీయ హోదా ఇవ్వడంలో భాజపా కీలకపాత్ర పోషించింది. జగన్ అవినీతిలో కూరుకుపోయి ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆలస్యం చేశారు. ఏపీలో చంద్రబాబు, కేంద్రంలో మోదీ సర్కారు వస్తే రెండేళ్లలో పోలవరం పూర్తవుతుంది.

మూడోసారి మళ్లీ ప్రధాని అయ్యేది మోదీనే. దేశాన్ని రక్షించేందుకు, ఉగ్రవాదులు, నక్సలైట్లను అరికట్టేందుకు ఆయన్ను మళ్లీ ప్రధానిని చేయాలి. ఉమ్మడి ఏపీని చంద్రబాబు ప్రథమ స్థానంలో నిలిపారు. విభజన తర్వాత కూడా ప్రగతి పథంలోకి తీసుకెళ్లారు. ఆయన చేసిన అభివృద్ధిని జగన్ అధోగతి పట్టించారు. మద్య నిషేధం చేస్తానని ఇచ్చిన మాట తప్పారు. మద్య నిషేధం చేయకపోగా సిండికేట్‌కు తెరలేపారు. ఆరోగ్యశ్రీకి నిధులివ్వకుండా నిర్వీర్యం చేశారు. చంద్రబాబు, మోదీని గెలిపిస్తే రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. 25కు 25 ఎంపీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి. అసెంబ్లీలో మూడింట రెండొంతుల సీట్లతో చంద్రబాబును సీఎంను చేయాలి’ అని అమిత్‌షా పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఇండియా కూటమిపై అమిత్‌షా విమర్శలు గుప్పించారు. ఆ కూటమి అధికారంలోకి వస్తే ప్రధాని ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. శరద్ పవార్, మమతా బెనర్జీ, స్టాలిన్, రాహుల్ గాంధీ వీరిలో ఎవరిని చేస్తారో చెప్పాలన్నారు. ఆ కూటమిలో ప్రధాని అభ్యర్థే లేరని ఎద్దేవా చేశారు.

### ఆచితూచి ఓటువేయకపోతే
# రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదం



**తుక్కుగూడ, మే5 (నిఘా న్యూస్):** దేశంలో జరుగుతున్న ఎన్నికలు ఆషామాషీ ఎన్నికలు కాదని.. రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదం మెడపై కత్తిలా వేలాడుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. రిజర్వేషన్లను రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలను ఆదానీ, అంబానీలకు బానిసలుగా మార్చబోతున్నారని ఆరోపించారు.

“విశ్వేశ్వర్ రెడ్డి ఇక్కడి వాడే.. కానీ ఆయన ఉన్నది బీజేపీ వైపు. రిజర్వేషన్ల రద్దుపై ప్రశ్నించిన నాపై ఢిల్లీ పోలీసులతో కేసులు పెట్టించారు. కేసులకు రేవంత్ రెడ్డి భయపడేవాడు కాదు. బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదు‌బ్రిటిష్ జనతా పార్టీ. బ్రిటిష్ వారిలాగే మన మధ్య పంచాయితీ పెట్టి రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తున్నారు. బీజేపీ దేవుడిని అడ్డు పెట్టుకుని ఓట్లు దండుకోవాలని చూస్తోంది. అయోధ్యలో రాముడి ప్రతిష్ఠకు 15 రోజుల ముందే అక్షింతలు పంచి దేవుడిని అవమానించారు. బీజేపీ నేతలకు నేను సవాల్ విసురుతున్నా. నిజంగా రాముడి ప్రతిష్ఠ జరిగాకే అక్షింతలు తెచ్చారని భద్రాద్రి రాముడిపై ప్రమాణం చేయగలరా?, దేవుడంటే మీకు ఓట్లు.. రాముడంటే మీకు సీట్లు.. హనుమాన్ అంటే మీకు అధికారం కావొచ్చు.. కానీ మాకు రాముడు అంటే నమ్మకం. రాముడికి నమ్మిన బంటు హనుమంతుడిలా మేముంటాం. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి%౹ % అలాంటివారే నిజమైన హిందువులు.” అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

తెలంగాణ తల్లిని అడ్డుపెట్టుకుని పదేళ్లు కేసీఆర్ దోచుకున్నారు. తండ్రి గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. కొడుకు జన్వాడలో వెయ్యి కోట్లతో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. టీవీలు, పేపర్లు పెట్టుకున్నారు. వేల కోట్లు సంపాదించుకున్నారు. తెలంగాణ తల్లిని అడ్డుపెట్టుకుని దోచుకున్నోడు ఒకడైతే రాముడిని అడ్డు పెట్టుకుని దేశాన్ని కొల్లగొట్టి ఆదానీ, అంబానీలకు లక్షల కోట్లు దోచి పెట్టినవాడు ఇంకొకడు. మీకు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు ఎప్పుడైనా గుర్తొచ్చారా? , నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారా?, ఏం చేశారని బీజేపీకి ఓటు వేయాలి. తెలంగాణ రాష్ట్రాన్ని అవహేళన చేసిన మోదీకి తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదు. గ్యారంటీలు అమలు చేయలేదని కేటీఆర్ అంటున్నారు. కేటీఆర్ చీరకట్టుకుని ఆర్టీసీ బస్సు ఎక్కు.. నిన్ను కండక్టర్ టికెట్ అడిగితే మేము గ్యారంటీలు అమలు చేయనట్లే. టికెట్ అడగకపోతే గ్యారంటీలు అమలు చేసినట్లు. 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. తెలంగాణకు బీజేపీ ఇచ్చింది.. మోడీ తెచ్చింది ఏమీ లేదు.. గాడిద గుడ్డు తప్పు.” అని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.

## ఈనెల 6, 8న... ఏపీలో ప్రధాని ఎన్నికల ప్రచారం

**అమరావతి మే 5 (నిఘా న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో ప్రచారాన్ని హెరెత్తిస్తున్నారు అభ్యర్థులు. ఏపీలో కూటమి తరపున మరోసారి ప్రచారం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారు.

రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. మే 6, 8 తేదీల్లో ప్రధాని మోదీ పర్యటిస్తారని కూటమి ప్రధాని మోదీ ప్రచారం చేస్తారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి స్పష్టం చేశారు. మే 6వ తేదీన రాజమండ్రి, అనకాపల్లి సభల్లో, మే 8న పీలేరు సభ, విజయవాడ రోడ్ షోలో మోదీ పాల్గొంటున్నారని తెలిపారు. ప్రధాని మోదీ సభలను విజయవంతం చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి కోరారు.

ఈనెల 6వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకుంటారు ప్రధాని మోదీ. అక్కడి నుండి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ తో కలిసి వేమగిరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభా ప్రాంగణానికి చేరుకుంటారు. కూటమి అభ్యర్థులను విజయాన్ని కాంక్షిస్తూ సభలో ప్రసంగిస్తారు మోదీ. సభ అనంతరం సాయంత్రం 5 గంటల 45 నిమిషాలకు పవన్, చంద్రబాబుతో కలిసి విశాఖపట్నం ఎయిర్పోర్టుకు చేరుకుంటారు ప్రధాని. అనకాపల్లిలో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అలాగే ఈనెల 8వ తేదీన మధ్యాహ్నం 2గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు మోదీ. పీలేరు అసెంబ్లీ పరిధిలోని కలికిరి దగ్గర ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు, పవన్ తో కలిసి పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు విజయాడ చేరుకొని నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకూ పవన్, చంద్రబాబుతో కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు.

### పోస్టల్ బ్యాలెట్లకు...
# 7,8 తేదీల్లో మరో అవకాశం

(మొదటిపేజీ తరువాయి)
సెంటర్‌కు తీసుకువెళ్లి, ఓటు పొందవచ్చునని సూచించారు. ఇలాంటి వారి కోసం ఈ నెల 7,8 తేదీల్లో ఓటు వేయడానికి అవకాశం ఇస్తామని తెలిపారు. అన్ని ఫెసిలిటేషన్ సెంటర్లలో కనీస మౌలిక సదుపాయాలను, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే రెండు విడతల శిక్షణ పూర్తయ్యిందన్నారు. వివిధ విభాగాలనుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని, సి-విజిల్ ద్వారా ఎక్కువ ఫిర్యాదుల అందుతున్నాయని అన్నారు. ఇప్పటి వరకు సుమారు 16 వేల



ఫిర్యాదులు వచ్చాయని, వీటిలో 99 శాతం ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. స్వయంగా తమ కార్యాలయానికే 500 ఫిర్యాదులు అందాయని, వీటిలో 450 ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు.

రూ. 450 కోట్ల నగదు, మద్యం, విలువైన పరికరాలు స్వాధీనం..

ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.450 కోట్లు విలువైన నగదు, మద్యం, విలువైన పరికరాలు, వస్తువులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 12,400 సున్నిత, అతి సున్నిత పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. రాజకీయంగా సున్నితంగా ఉన్న 14 నియోజకవర్గాల్లో ఎన్నికల పరిశీలకులు సూచనల మేరకు, అదనపు భద్రతా చర్యలు చేపట్టామన్నారు.

## సెక్స్ స్కాండల్ కేసులో... రేవణ్ణ బాధితులకు ప్రభుత్వ సాయం

(మొదటిపేజీ తరువాయి)
ఈ విషయాన్ని వెల్లడించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల సమక్షంలో ఈ ప్రకటన చేశారు. బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నిర్ణయించారని సుర్జేవాలా వెల్లడించారు. బాధితులు వందల సంఖ్యలో ఉన్నట్లుగా తెలుస్తుందన్నారు. ఇది భిన్నమైన కేసు అని గడిచిన 75 ఏళ్లలో ఇటువంటి ఘటన ఎన్నడూ జరగలేదు అని సుర్జేవాలా తెలిపారు. నిందితులపై సరైన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కూడా డిమాండ్ చేశారన్నారు. బీజేపీ కూటమిలో జేడీఎస్ ఉన్నందున, వారిని రక్షించేందుకు ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజ్వల్‌కు సంబంధించిన సమాచారం ఉన్నప్పటికీ ఆ పార్టీతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారని బీజేపీని ప్రశ్నించారు.

ప్రజ్వల్ దేశం విడిచి పారిపోకుండా విదేశాంగ శాఖ ఎందుకు అడ్డుకోలేక పోయిందని కాంగ్రెస్ నేతలు నిలదీశారు. నిందితుడికి ఉన్న దౌత్య పాస్‌పోర్టును ఇంకా ఎందుకు రద్దు చేయలేదని, అతడిని స్వదేశానికి తీసుకు వచ్చేందుకు ఇంటర్‌పోల్ ద్వారా నోటీసులు ఎందుకు ఇవ్వలేదన్నారు. సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ ప్రజ్వల్‌ను స్వదేశానికి రప్పించేందుకు బ్లూ కార్నర్ నోటీసులు జారీ చేస్తామన్నారు.

ఇదిలా ఉంటే తాజాగా దర్యాప్తు సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకుంది. బాధితుల కోసం ఒక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. ఎవరైనా ప్రజ్వల్ రేవణ్ణ బాధితులు ఉంటే హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపింది. ఇందుకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 6360-938947 గా సిట్ పేర్కొంది. ఈ నెంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని స్పష్టం చేసింది.

## కుంభకోణాల నిలయం కాంగ్రెస్



(మొదటిపేజీ తరువాయి)
హయాంలో మత కలహాలు, ఉగ్రవాద కార్యకలాపాలు లేవన్నారు. భాజపా పాలనలో దేశం మొత్తం శాంతి నెలకొందని వివరించారు. ప్రపంచం ముందు పాకిస్థాన్‌ను దోషిగా నిలబెట్టాం. ప్రస్తుతం తినడానికి తిండి లేక ఆ దేశం భిక్షమెత్తుకుంటోంది. అంతర్జాతీయ స్థాయిలో దేశంలో రహదారులు నిర్మిస్తున్నాం. రూ.1.02 లక్షల కోట్లతో తెలంగాణలో రహదారులు నిర్మించాం. భాజపా హయాంలో ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. రైల్వే శాఖకు నిధుల కొరత లేకుండా చేశాం. 83 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తున్నాం. 13 కోట్ల ఇళ్లలో మరుగుదొడ్లు నిర్మించాం. శంషాబాద్ ఎయిర్‌పోర్టు తరహాలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ తయారవుతోంది అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్ కు టీడీపి మద్దతు

(మొదటిపేజీ తరువాయి)
టైటిల్ యాక్ట్‌కు టీడీపీ మద్దతు ఇచ్చిందని ఆయన వెల్లడించారు. టీడీపీ తరఫున పయ్యావుల కేశవులు అసెంబ్లీలో మాట్లాడి మద్దతు ఇచ్చారని తెలిపారు. అప్పుడు తెలుగు దేశం పార్టీ పూర్తిగా మద్దతు ఇచ్చిందని ఇప్పుడు జనాన్ని భయ భ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ఇంత కంటే నీచులు ఎవరైనా ఉంటారా అని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం టీడీపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ పై దిగజారి మాట్లాడుతోందన్నారు. అసెంబ్లీలో టీడీపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకురావాన్ని ప్రశంసించిందన్నారు. అధికారంలోకి వస్తే టీడీపీ రద్దు చేస్తా అంటుందని,దీనిపై టీడీపీ వివరణ ఇవ్వాలన్నారు. తెలుగు దేశం ప్రయోజనాల కోసం ఏపీ రాష్ట్ర బీజేపీ యూనిట్ పని చేస్తుందన్నారు. అయితే, రాష్ట్రంలో పోలింగ్ సమయం దగ్గర పడుతుండగా టైటిల్ యాక్ట్ అంశం తెరపైకి వచ్చింది. ఈ యాక్ట్ ను ప్రతిపక్షాలు అస్త్రంగా వాడుకుంటున్నాయని వైసీపీ నాయకులు అంటున్నారు. గత కొద్ది రోజులుగా కూటమి అభ్యర్థులు నిర్వహిస్తున్న ప్రతి సభలో ఈ యాక్టు గురించి మాట్లాడుతున్నారు. ఈ యాక్ట్ గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైసీపీ నాయకులు ఆరోపించారు. ఇటీవల ఈసీకి కూడా ఫిర్యాదు చేశారు. స్పందించిన ఈసీ ఈ అంశంపై విచారణ చేయాలని సీఐడీకి సూచించింది. విచారణ చేసిన సీఐడీ ఈసీకి నివేదిక పంపింది.

## జగనన్న పాలనలో మూడు కబ్జాలు ఆరు సెటిల్మెంట్లు



(మొదటిపేజీ తరువాయి)
చెరువుల్లో వైకాపా ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా మట్టి తవ్వేశారు. జర్నలిస్టులపైనా దాడులు చేశారు. ఓ విలేకరిని చంపేశారు. అన్యాయానికి పాల్పడితే సహించేది లేదు. జర్నలిస్టులకు అండగా ఉంటాం. తుని మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. కోర్టులు చెబుతున్నా వినిపించుకోకుండా తాండవ నదిలో అక్రమ తవ్వకాలు జరిపి వైకాపా పెద్దలు ఇసుక అమ్ముకున్నారు. తునిలో హేచరీస్ పెట్టాలంటే రూ.10 లక్షలు డిమాండ్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రూపాయి ఖర్చు కాకుండా హేచరీస్‌కు అనుమతిస్తాం” అని పవన్ భరోసా ఇచ్చారు.

కూటమి ప్రభుత్వ ఏర్పాటు ఇప్పటికే ఖాయమైందని, మెజార్టీ కోసమే మనమంతా కలిసి పని చేయాలని పవన్ పిలుపునిచ్చారు. వైకాపా నేత ముద్రగడ పద్మనాభం గురించి ప్రస్తావిస్తూ ఆయనకు కుమార్తె ఉందన్న సంగతే తెలియదని అన్నారు. ముద్రగడ ఇంట్లో గొడవలు పెట్టాలనుకోవట్లేదని వ్యాఖ్యానించారు. ముద్రగడ ఆయన కుమార్తె క్రాంతిని మళ్లీ కలుపుతానన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆమెను జనసేన నుంచి నిలబెడతానని చెప్పారు. వైకాపా అవినీతి కోటలు బద్దలు కొడుతున్నామని, భవిష్యత్ అంతా మనదేనని పవన్ ధీమా వ్యక్తం చేశారు.

# అయోధ్యలో ప్రధాని మోడీ రోడ్డు షో

(మొదటిపేజీ తరువాయి)
అన్నారు. మూలాయం సింగ్ యాదవ్ సొంత జిల్లాలో ఆయన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. రాబోయే 1000 ఏళ్ల పాటు భారత్ శక్తివంతమైన దేశంగా ఉండేలా తాను పునాది వేస్తున్నానని ప్రధాని చెప్పారు.

మోడీ ఉన్నా లేకపోయినా దేశం ఎప్పటికీ ఇలాగే ఉంటుంది. ఈ ఎస్పీ-కాంగ్రెస్ ప్రజలకు ఏం చేశాయి..? వారు తమ భవిష్యత్తు, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నికల్లో పోరాడుతున్నారని ప్రధాని మోడీ అన్నారు. వారు తమ కుటుంబాలు, ఓటు బ్యాంకులకు లబ్ధి చేకూర్చేందుకు మాత్రమే పని చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎస్పీ, కాంగ్రెస్ నినాదాలన్నీ అబద్ధాలేనని, ఇప్పుడు వారు మన ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి అసత్యాలు వ్యాప్తి చేయడానికి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. యూపీలో ఎస్పీ-కాంగ్రెస్ కూటమిగా పోటీ చేస్తున్నాయి. కొందరు మెయిన్‌పురి, కన్నౌజ్, ఇటావాలను సొంత రాజ్యంగా భావిస్తే, మరికొందరు అమేథీ, రాయ్‌బరేలీను తమ రాజ్యంగా చూస్తారని ఎస్పీ, కాంగ్రెస్ పార్టీలను విమర్శించారు.



రాజకుటుంబాలకు చెందిన వారసులు మాత్రమే ప్రధాని కాగలరన్న దుష్ట సంప్రదాయాన్ని ఈ ‘చాయ్ వాలా’ తుంగలో తొక్కాడని ప్రధాని అన్నారు. పేదవాడి కొడుకు సీఎం, ప్రధాని కావచ్చని ఆయన అన్నారు. మోదీ వారసత్వం పేదలకు శాశ్వత గృహాలు, దేశంలోని లక్షలాది మంది మహిళలకు మరుగుదొడ్లు, దళితులు, వెనుకబడిన తరగతులకు విద్యుత్, గ్యాస్ కనెక్షన్, కుళాయి వంటి సౌకర్యాలు ఉన్నాయని ఆయన అన్నారు. కోవిడ్-19 వ్యాక్సిన్ విషయంలో సమాజ్‌వాదీ పార్టీ టీకాకు వ్యతిరేకంగా ప్రజల్ని ప్రేరేపించాలని చూసిందని, అయితే వారు మాత్రం రహస్యంగా టీకాలు వేయించుకున్నారని ప్రధాని ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాతలు మతం ఆధారంగా రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు, అయితే కాంగ్రెస్, ఎస్పీలు మాత్రం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు లాక్కోవాలని చూస్తున్నాయని అన్నారు. గత ఐదేళ్ల నుంచి యువరాజు(రాహుల్ గాంధీ) ఎన్నికల సమయంలో దేవాలయాలకు తిరుగుతున్నాడు, కానీ కాంగ్రెస్ మాత్రం అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠను తిరస్కరించిందని అన్నారు.



# ఇవిఎంల కమీషనింగ్ లో తప్పిదాలు ఉండకూడదు

### ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



**ఖమ్మం, మే 5 (నిఘా న్యూస్):** ఇవిఎంల కమీషనింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ల ఇవిఎం, వివిప్యాట్ల కమీషనింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ల కనెక్షన్లపై, కమీషనింగ్ ప్రక్రియలో చేయాల్సిన, చేయకూడని పనుల విషయమై పూర్తి అవగాహన కలిగి వుండాలన్నారు. బ్యాలెట్ యూనిట్ లోని బ్యాలెట్ స్క్రీన్ తెరచి, బ్యాలెట్ పత్రాల కూర్పు సక్రమంగా చేపట్టి, బ్యాలెట్ స్క్రీన్ ని అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ లో అవసరమగు సంఖ్య వరకు అభ్యర్థుల, నోటా తో సహా అన్ మాస్క్ చేయాలన్నారు. థంబ్ వీల్ ను మొదటి బ్యాలెట్ యూనిట్ కి బీయు-1 గా, రెండో దానికి బీయు-2గా, మూడో బ్యాలెట్ యూనిట్ కి బీయు-3గా సెట్ చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ ఔటర్ కవర్ ని పింక్ పేపర్ సీల్, అడ్రస్ ట్యాగ్ లతో సీల్ చేయాలన్నారు. కంట్రోల్ యూనిట్ లో కొత్త పవర్ ప్యాక్ ని పవర్ ప్యాక్ కాంపార్టుమెంట్ లో పెట్టి, అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. వివిప్యాట్ లో కొత్త పేపర్ రోల్ ని పేపర్ రోల్ కాంపార్టుమెంట్ లో, కొత్త పవర్ ప్యాక్ ని పవర్ ప్యాక్ కాంపార్టుమెంట్ లో అమర్చాలన్నారు. వివిప్యాట్ లో సీరియల్ నెంబర్, అభ్యర్థి పేరు, సింబల్ ని సింబల్ లోడింగ్ యూనిట్ తో లోడ్ చేయాలన్నారు. వివిప్యాట్ పేపర్ రోల్ కాంపార్టుమెంట్ ను అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సంతకాల పింక్ పేపర్ సీల్ లను వాడాలన్నారు. అడ్రస్ ట్యాగ్ నెంబరింగ్ చెక్ చేసుకోవాలన్నారు. పేపర్ సీల్లు సరిచూసుకోవాలన్నారు. కమీషనింగ్ కి హాజరైన వివిధ పార్టీల ప్రతినిధులను కమీషనింగ్ ప్రక్రియను గమనించాలన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి, కమీషనింగ్ హాల్ వరకు సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. రిజర్వ్ పోలింగ్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 36 టేబుళ్లు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లో 29 టేబుళ్లు ఏర్పాటుచేసి, కమీషనింగ్ ప్రక్రియ చేపట్టినట్లు, సోమవారం లోగా ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ సురభి, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారిణి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, తహశీల్దార్లు,అధికారులు, తదితరులు ఉన్నారు.

## పోలవరంలో స్వతంత్ర అభ్యర్థి ప్రచారం



**కుక్కునూరు, మే 5 (నిఘా న్యూస్):** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పోలవరం నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ముడియం సూర్యచంద్రరావు పోటీ చేస్తున్నారు. నియోజవర్గ స్థాయిలో జోరుగా ప్రచారాలు చేస్తున్నారు. ఆదివారం కుక్కునూరు మండలంలో ప్రతి గ్రామానికి వెళ్లి అక్కడ కష్టాలు తెలుసుకొని నాన్న ఎన్నికలలో గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అధికారంలో ఏ పార్టీ పోలవరం నియోజవర్గం అభివృద్ధి దిశగా వెళ్లేలా చూస్తారని, గ్రామాలలో సిసి రోడ్ల విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తానని ప్రతి ఇంటింటికి వెళ్లి గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారంటున్న ముడియం సూర్యచంద్రరావు. ఈ కార్యక్రమంలో గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అందరికీ మంచి జరుగుతుందని యువత ఆయన ప్రచారంలో పాల్గొన్నారు.

## వెల్దేవిలో బిజెపి ఇంటింటి ప్రచారం



**అడ్డగూడూరు, మే 5 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో బూర నర్సయ్య గౌడ్ గెలిపే లక్ష్యంగా వెల్దేవి బూత్ అధ్యక్షులు రాచకొండ శ్రవణ్ కుమార్ గౌడ్ ,బీజేవైఎం మండల అధ్యక్షులు గోలి సుమన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడప తిరుగుతూ కరపత్రాలు పంచి గోడ స్టిక్కర్లు అంటించడం జరిగింది. అనంతరం మండల బిజెపి నాయకులు మాట్లాడుతూ మూడోసారి బిజెపి గెలిచి ప్రధానమంత్రిగా మోడీ హాట్రిక్ సాధించడం పక్కా అన్నారు. బిజెపి ద్వారానే దేశంలో శాంతిభద్రతలు పరిరక్షించబడి సంక్షేమం అభివృద్ధి మరింత కొనసాగించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వరరావు,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు, నాయకులు లింగాల శ్యాంసుందర్ రెడ్డి, నిమ్మల రమేష్ కోటమర్తి పరమేష్, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నాట్య ప్రదర్శనలు



**శేరిలింగంపల్లి, మే 5 (నిఘా న్యూస్):** శిల్పారామం మాదాపూర్ లో చెన్నై నుండి విచ్చేసిన ప్రముఖ భరతనాట్య గురు కలైమామణి రోజా కణ్ణన్ వారి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. కామాక్షి స్వరజతి, శోభిల్లు, సప్తస్వర, ఆనంద నర్తన ప్రకాశం, నను పాలింప, మాయామా, ఎందరో మహానుభావులు, మంగళం అంశాలను రోజా కణ్ణన్, రేవత్య్ అనంత కృష్ణన్, సహన సెల్వగణేష్, శ్వేతా శంకరన్, భువనేశ్వరి, వైష్ణవి, నివేద హరీష్, రంగనాయకి విజయరాఘవన్ మొదలైన వారు ప్రదర్శించారు. మాధవి మరెల్లప్పుడు రోజా కణ్ణన్ గురు సత్కారం చేశారు. కళాకారులను అభినందిచారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం ప్రచారం



**ఉప్పల్, మే 5 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత రెడ్డికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతును తెలిపింది. ఇందులో భాగంగా ఆదివారం ఉప్పల్ నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీని చేపట్టింది. ఉప్పల్ రింగ్ రోడ్ లో ఈ బైక్ ర్యాలీని సి పి ఎం రాష్ట్ర కార్యదర్శి డి జి నర్సింగ్ రావు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సునీత రెడ్డికి అన్ని వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సునీత రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతోగెలిపించాలనికోరారు. సునీతరెడ్డిగెలుపుతోనే నియోజకవ ర్గంలో అభివృద్ధికి నాంది పలుకుతుందన్నారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అంటే ఇక్కడ సునీత రెడ్డిని గెలుపు కూడా ముఖ్యమే అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింగరావు,సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్ కోమటి రవి ఉప్పల్ సిపిఎం పార్టీ నాయకులు వెంకన్న, ఉప్పల్కోర్డినేటర్సురేందర్ రెడ్డి, ఎండి గౌస్, వై వెంకటేశ్వర్లు స్వామి, నాగరాజ్, వెంకటేష్ భీష్మ చారి, శేషు సిపిఎం పార్టీ నాయకులు శ్రీనివాస్ గణేష్,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గంగాదేవి-కాటమరాజును దర్శించుకున్న ఎర్రబెల్లి



**దేవరుప్పుల, మార్చి 5 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామంలో శ్రీగంగాదేవి-కాటమరాజు పండుగ ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రామిరెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, అధికార ప్రతినిధి సుడిగెలి హనుమంతు, నక్క రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, కాశబోయిన నగేష్, యాదవ సంఘం నాయకులు గ్రామస్థులు తదితరులున్నారు.

# నందిగాం మండలంలో వైసిపి ప్రచారం



**శ్రీకాకుళం/నందిగాం, మే 5 (నిఘా న్యూస్):** టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం నర్సిపురం, దేవలభద్ర, లఖిదాసుపురం, దిమిలాడ, శివరాంపురం, సైలాడ పంచాయతీ లో గడప గడపకు ఎన్నికల ప్రచారం ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ. శ్రీనివాస్, శ్రీకాకుళం జిల్లా వైయస్ఆర్ సిపి ఎం.పి.అభ్యర్థి పేరాడ తిలక్ నిర్వహించారు. ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక ప్రజాహిత కార్యక్రమాలు, అఖిలాంధ్ర తెలుగు ప్రజానీకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. మీకిచ్చిన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్, ఎంపిగా పోటీ చేస్తున్న పేరాడ. తిలక్ ను గెలిపించాలని కోరారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ ప్రభుత్వానికి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన విజయం అందించడం ద్వారా సంక్షేమ పథకాలు కలకాలం కొనసాగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సిపురం సర్పంచ్ లచ్చయ్య, దేవలభద్ర పంచాయతీ సర్లా బైరాగి, లఖిదాసుపురం పంచాయతీలో మాదిన గోపాలకృష్ణ,దిమిలాడ పంచాయతీలో హనుమంతురావు, మధు, శివరాం పురం పంచాయతీలో చిన్ని. జోగారావు, ప్రసాద్, సైలాడ పంచాయతీలో పిన్నింటి. జయరాం, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కురమాన బాలకృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు తమిరి. ఫాల్గుణ రావు,జేసీయస్ కన్వీనర్ జద్యాడ జయరాం,యర్ర చక్రవర్తి, కింతల ధర్మారావు, తమిరి బలరాం, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరేస్తాం



### ముస్తాబాద్ మండల ఇంచార్జి గజ్జల రాజు

**ముస్తాబాద్, మే 5 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి గజ్జల రాజు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేపట్టారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని గడప గడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఆరు గ్యారెంటీల అమలు,ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ఓటర్లను చైతన్య పరుస్తూ చేతి గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వెల్లడించారు. మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మన బతుకులు మారుతాయని తెలిపారు. బిజెపి,బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని వివరించారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని,పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజిరెడ్డి ఉచిడి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, ఎన్ ఎస్ వి ఐ మిరుదొడ్డి భాను,బీసీ సెల్ అధ్యక్షుడు ప్రశాంత్, అభిలాష్, నాయకులు రాజేశం,దీటీ నర్సింలు, మండల కోఆప్షన్ షాదుల్ పాప, శ్రీకాంత్, తిరుపతి,ప్రతాపరెడ్డి,నర్సయ్య, కొండయ్య,తలారి నర్సింలు, బుచ్చయ్య, మహేష్, బాలెళ్ళు, రాజయ్య,నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్ ఫౌండేషన్ డయాగ్నోస్టిక్ సేవలు ప్రారంభం




**శేరిలింగంపల్లి, మే 5 (నిఘా న్యూస్):** ప్రజల ఆరోగ్యం శ్రేయస్సును సాధించడంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు ప్రధాన పాత్రను పోషిస్తాయని దేశంలో బలమైన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు చాల అవసరం అని ఏఐజి హాస్పిటల్స్ వైస్ చైర్మన్ డా.పివిఎస్. రాజు పేర్కొన్నారు. హైదరాబాద్, కొండాపూర్ లోని సిఆర్ ఫౌండేషన్ లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన సిఆర్ ఫౌండేషన్ రోటరీ ప్రోలిఫిక్స్ డయాగ్నోస్టిక్ సెంటర్ ను ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకులు డా.గుల్లపలి. ఎన్.రావు, పద్మశ్రీ అవార్డు గ్రహీత నిమ్స్ మాజీ డైరెక్టర్, ప్రో.దాసరి ప్రసాద్ రావు, సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి, రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ డెక్కన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి, అధ్యక్షులు అనిల్ రాంచందని, సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డా.కె.నారాయణ, ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డితో కలసిడా.పివిఎస్.రాజుప్రారంభించారు. డయాగ్నోస్టిక్ సెంటర్లో రోగని ర్ధారణపరికరాలనుపరిశీలించారు. అనంతరంజరిగినసభలో డా.పివిఎస్. రాజు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ ముఖ్య ఉద్దేశ్యం ప్రజల మొత్తంఆరోగ్యాన్నిమెరుగుపరచడంఅంటువ్యాధులవ్యాప్తిని విజయవం తంగా నిరోధించడం అని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కమ్యూనిటీ స్థాయిలో రోగులందరి ఆరోగ్య అవసరాలను పరిష్కరిస్తుందని అన్నారు. ప్రజల వైద్య ఖర్చుల నియంత్రణను నిర్ధారించడానికి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడంపై ప్రభుత్వాలు స్వచెంద సంస్థలు దృష్టి పెట్టాలని కోరారు. సిఆర్ ఫౌండేషన్ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణకేంద్రంలోప్రోలిఫిక్స్ డయాగ్నోస్టిక్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకరావడంఅభినందనీయంఅనిడా.పివిఎస్.రాజుఅన్నారు. డా.గుల్ల పలి. ఎన్.రావు మాట్లాడుతూ పేద ప్రజలందరికీ అవసరమైన అధిక నాణ్యతఆరోగ్య సేవలు, సురక్షితమైన మందులు వ్యాక్సిన్లను అందించాలనే ఆకాంక్షతో ప్రారంభించిన సిఆర్ ఫౌండేషన్ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ డెక్కన్ దాతృత్వంతో ప్రోలిఫిక్స్ డయాగ్నోస్టిక్ సెంటర్ సేవలను అందుబాటులోకి తీసుకరావడం వల్ల వ్యాధి నిర్ధారణ, నివారణ, ఆరోగ్య నిర్వహణ విభిన్న అవసరాలను తీర్చుతుందన్నారు. దాసరి ప్రసాద్ రావు మాట్లాడుతూ సిఆర్ ఫౌండేషన్ తో తనకు చాల కాలంగా అనుబంధం ఉన్నదని, మానవ సంక్షేమం పట్ల నిస్వార్థ శ్రద్ధ కలిగి ఉన్నదని, మహిళా విద్య తోపాటు శిక్షణ, ఆరోగ్య సంరక్షణ వరకు ప్రజలకు సేవ చేసే గొప్ప సంస్థ సిఆర్ ఫౌండేషన్ అని అన్నారు. డా. కె. నారాయణ మాట్లాడుతూ సాధ్యమైనంత దగ్గరగా అణుగారిన ప్రజలకు సమగ్ర ఆరోగ్య సంరక్షణ అందేలా 22 సంవత్సరాల క్రితం సిఆర్ ఫౌండేషన్ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని. 100 శాతం ఔట్-పేషెంట్ కేర్, నాన్ కమ్యూనికేషన్ వ్యాధులు తల్లి, శిశు ఆరోగ్య సేవలను అందిస్తున్నామని, ఈ కేంద్రంలో వైద్యం, రోగనిర్ధారణ సేవలతో పాటు అవసరమైన మందులు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. త్వరలో సిఆర్ ఫౌండేషన్ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని సంపూర్ణ 'హెల్త్ హబ్' గా మారుస్తున్నామని వెల్లడించారు. ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో భాగంగా రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ డెక్కన్ సిఆర్ ఫౌండేషన్ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో రోటరీ ప్రోలిఫిక్స్ డయాగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటుకు చేయూత నీయడం అభినందనీయం అని డా.కె.నారాయణ అన్నారు. సిఆర్ ఫౌండేషన్ రోటరీ ప్రోలిఫిక్స్ డయాగ్నోస్టిక్ సెంటర్ సిఈఓ కమ్మంపాటి విజయలక్ష్మి వందన సమర్పణ చేయగా, ఈ కార్యక్రమంలో సిఆర్ ఫౌండేషన్ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం డైరెక్టర్ డా.కె.రజిని, హెల్త్ కమిటీ సభ్యులు డా.బి.రంగారెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ ప్రధాన కార్యదర్శి మీర్ ముర్తుజా అలీ, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్స్ నిశిత నాయక్, కిరణ్ గుత్తికొండ, మాజీ ఎమ్మెల్సీ పి.జె.చంద్ర శేఖర్ రావు, సిఆర్ ఫౌండేషన్ కార్యదర్శులు చెన్నమనేని వెంకటేశ్వర్ రావు, పి.సంధ్య కుమారి, కోశాధికారి వి. చెన్నకేశవ రావు, ఎన్ఆర్ఆర్ పరిశోధన కేంద్రం డైరెక్టర్ టి.సురేష్, కన్వీనర్ కె.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడల శిక్షణ శిబిరం ప్రారంభం




**అడ్డగూడూరు, మే 5 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల పరిధిలోని డి.రేపాకలో గ్రామంలో కృషి యూత్ కల్చరల్ అసోసియేషన్, ఉన్నఊరు కన్నతల్లి సామాజిక చైతన్య సేవా సంస్థ ఆధ్వర్యంలో వేసవి క్రీడల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కృషి యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపతి నర్సయ్య, వ్యవస్థాపక సభ్యులు ముక్కాముల లింగమల్లు, సుధ గాని వెంకటయ్య మాట్లాడుతూ ఈ కాలంలో యువకులు సోషల్ మీడియాలో ఉంటూ క్రీడల్లో ముందంజలో ఉండలేక పోతున్నారు. ఒకరికి ఒకరికి సంబంధం లేకుండా పోతుంది. సమ్మర్ క్యాంపు ద్వారా యువకులు క్రీడల్లో పాటలల్లో రాణించి అందరితో కలిసి పోయేలా చేస్తుంది అని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కృషి యూత్ క్లబ్ సీనియర్ సభ్యులు ముక్కాముల మనోజ్ కుమార్, మొల్కాపురి వీరన్న, సూరారం నరేష్, భూపతి నరేష్ ప్రశాంత్, రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్ల పంపిణీ



**బాలాపూర్, మే 5 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని ఆదివారం బిఆర్ఎస్ నాయకులు బడంగ్ పేట్ బాలాజీ నగర్ లోని శ్రీరామ ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ లో శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ లోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. భగవంతుని కృపతో సబితా ఇంద్రారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉంటూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గట్టు మహిపాల్, కర్రె బల్వంత్, గౌర సాయి కుమార్, పి సంతోష్ కుమార్, చిత్రం సాయి కుమార్, భీమ గౌడ్, సంగ సాయి, యాట సాయి కుమార్, చాపల నరసింహ, శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొల్లంపల్లి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని నాయకుడు కాసాని ని గెలిపించండి

### బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి



**బాలాపూర్, మే 5 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ నుండి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు మద్దతుగా బడంగ్పేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో తిరుమల హిల్స్ 26వ డివిజన్లో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు. మచ్చలేని నాయకుడు, బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం పోరాడే కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఓటర్లు సైతం బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారని బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన సందర్భంగా కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల హిల్స్ కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి నృత్య మంజరి



**ఉప్పల్, మే 4 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం పద్మావతి ఆర్ట్ అకాడమీ, సూత్ర ఇన్స్టిట్యూట్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ గురువర్యులు క్రాంతి కిరణ్ శిష్య బృందం కూచిపూడి నృత్య మంజరి నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నవి. మోదమున బ్రహ్మాంజలి దేవదేవుడు, రామ కోదండ రామ, హిమగిరి తనయే, రామాయణ శబ్దం, దశావతారాలు, పలుకే బంగారమాయెనా జయ జయ రామనాథ తిల్లాన అంశాలను శాన్వి, సహస్ర, చిన్మయి, ప్రీతిక, శ్రీజ, లక్ష్మి అభిష్ట,సుకృతి బ్రాహ్మణి, త్రిధా సాత్విక, రేవతి, హాస్య మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువు రోహిణి కందాల ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## పవర్ లిఫ్టర్ ప్రణయ్ ను అభినందించిన ఎమ్మెల్యే



**ఉప్పల్, మే 5 (నిఘా న్యూస్):** కిర్గిజిస్తాన్ దేశంలో జరిగిన ఆసియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ -2024 పోటీలలో మూడు స్వర్ణాలు సాధించిన ఉప్పల్ శేషసాయి నగర్ కు చెందిన జె.ప్రణయ్ రాజ్ ను స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే ప్రణయ్ అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని స్వర్ణ పథకాలు పొందటం ప్రశంసనీయమని అన్నారు. విదేశీ గడ్డ పై మన దేశ సత్తా చాటటం గర్వకారణం అని తెలిపారు. క్రీడాకారులకు తాను ఎప్పటి తోడ్పాటు అందిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు అరటికాయల భాస్కర్, మేకల మధుసూదన్ రెడ్డి, బీ.ఆర్.ఎస్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మస్కు సుధాకర్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుగురి శ్రీకాంత్, పార్టీ నాయకులు అన్య బాలకృష్ణ, పంగా రాజేష్ రెడ్డి, పంగా మహేందర్ రెడ్డి, నాగోల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, మే 5 (నిఘా న్యూస్):** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలు దోహదపడతాయని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మియపూర్ డివిజన్ పరిధిలోని ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ వద్ద యలమంచి ఉదయ్ కిరణ్,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆదివారం జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చామల గెలుపు కోసం గడప గడపకు ప్రచారం



**వలిగొండ, మే 5 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం వేములకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని ఆగస్టు 15 తారీకు రోజున రెండు లక్షల రుణమాఫీ చేస్తామని సోనియాగాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు కే సి రెడ్డి నీరజ మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్.కె రసూల్, పులిపలుపుల రాములు గ్రామ యూత్ అధ్యక్షులు ఇంజమూరి శీను కాడిగళ్ల రవి ఇంజమూర్ శివయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీసే దమ్ముంది

### భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్



**వలిగొండ, మే 5 (నిఘా న్యూస్):** పోచంపల్లి మండలం దేశముఖి, పీలాయిపల్లి గ్రామాల నాయకులు, కార్యకర్తలతో ఆదివారం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథిగా ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ హాజరై మాట్లాడుతూ అమలు కానీ హామీలు ఇస్తామని చెప్పి మాయ మాటలకు నమ్మి ప్రజలు ఓట్లు వేసి మోసపోయారు. ఇప్పటి వరకు రైతు బంధు ఇవ్వలేదు. కుల వృతులకు గొర్రెలు, చేపలు తదితర సంక్షేమ పథకాలు ఏమీ ఇస్తలేదు. ఇటీవల సూర్యాపేట లో ఎండిపోయిన పంటలను అధినేత కెసిఆర్ సందర్శించిన సమయంలో రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఒక కార్యకర్త నుంచి అంచెలు అంచెలుగా పెద్దల ఆశీస్సులతో ఎంపీ టికెట్ ఇచ్చారు. మీ కష్టంతోనే నేను ఎంపీ అవుతా పార్టీ కోసం, ప్రజల కోసం అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ మీ మధ్యలో ఉంటాను. నేను కూడా రాజకీయాల్లో సుధీర్ఘంగా పని చేసాను. ప్రతిపక్ష పార్టీగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీసే దమ్ము నాకుందని పేర్కొన్నారు.

## ఖనిలో కాంగ్రెస్ బైక్ ర్యాలీ



**గోదావరి ఖని, మే 5 (నిఘా న్యూస్):** గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ పాల్గొన్నారు. పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు జంగమ శ్రీనివాస్ అరగంటి కృష్ణ సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

# కుల సంఘాల అభ్యున్నతికి కృషి

### పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనంలో జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, మే 5 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అన్ని కుల సంఘాలకు ప్రాధాన్యతనిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హైటెక్ సిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కొండాపూర్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి,మహిపాల్ యాదవ్,సామాజిక సంఘ సేవ నాయకులు ప్రొఫెసర్ భద్ర,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గుజ్జ శ్రీకాంత్,అమ్మ అవయవ దాన ఫౌండర్ గంజి ఈశ్వర లింగం,చేనేత జీవిత చరిత్ర సినిమా దర్శకులు డా.కస్తూరి శ్రీనివాస్,టాక్స్ ఫైలింగ్ ఇండియా కంపెనీ సీఈవో చల్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ హైటెక్ సిటీ పద్మశాలి సంఘం గత ఆరు సంవత్సరాలుగా ప్రతి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం జరుగుతుందిని హైటెక్ సిటీ పద్మశాలి సంఘం జాతీయ చేనేత దినోత్సవం, వనభోజనాలు,ఆత్మీయ సమ్మేళనం,ఆవిష్కరణ,మహిళా దినోత్సవాలు, సంక్రాంతి ముగ్గుల పోటీలు,హెల్త్ క్యాంపులు, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన అమర వీరుడు సర్దార్ సిరిపురం యాదయ్య పద్మశాలి వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ సామాజిక స్పృహతో,సామాజిక బాధ్యతతో ఇతరత్రా కార్యక్రమాలు కూడా తమ భుజస్కందాల మీద వేసుకొని దిగ్విజయంగా ముందుకు వెళుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి గంజి వరప్రసాద్, అధ్యక్షులు మేర్వ సత్యనారాయణ ముఖ్య సలహాదారులు బొల్లి కృష్ణ హరి, పండాల నరసింహులు, మోత్కూరి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు డాక్టర్ గడ్డం వెంకటేష్, సిల్వేరి మహేష్,న్యాయ సలహాదారులు అనిల్ వైద్య, మోత్కూరి కృష్ణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పద్మారావుకు గౌడ కులస్తుల మద్దతు

### గౌడ కులస్తుల ప్రయోజనాలను పరిరక్షించాను: బిఆర్ఎస్ అభ్యర్థి



**అంబర్ పేట్, మే 5 (నిఘా న్యూస్):** అంబర్ పేట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు పద్మారావు గౌడ్ కు మద్దతు ప్రకటించారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ బీసీ కులాల మధ్య ఐక్యతను సాధించేందుకు తాను నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. గౌడ కులస్తుల ప్రయోజనాలను పరిరక్షించడంలో తాను అగ్ర భాగంలో నిలిచానని, గతంలో అప్పటి సీఎం కెసిఆర్ ను ఒప్పించి గౌడ కులస్తుల కోసం సంక్షేమ కార్యక్రమాలను అమలులోకి తెచ్చానని పద్మారావు గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్, గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్, అంబర్ పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, బాగ్ అంబర్ పేట్ పద్మ వెంకట రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మావతి డీపీ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్, అబ్బ గోని జీవన్ గౌడ్ లతో పాటు గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు. లోక్ సభ ఎన్నికల్లో పద్మారావు గౌడ్ కు మద్దతుగా నిలుస్తామని వారు ఈ సందర్భంగా ప్రకటించారు.

# విద్యార్థి దశలోనే.. మానవ సంబంధాలను నేర్పించాలి

### మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్



**మధిర, మే 5 (నిఘా న్యూస్):** విద్యార్థులు చదువుతోపాటు మానవ సంబంధాలను పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ కోరారు. ఆదివారం మధిర మున్సిపాలిటీ పరిధిలో అంబారుపేట పలగాని వెంచర్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో స్టేట్ ర్యాంకులు పొందిన విద్యార్థులకు కలియక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ ప్రతిభా పురస్కారం అవార్డులను అందజేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ళ బాల కోటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మార్కులు, ర్యాంకులు కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు పట్టణాల్లో చదువుకుంటున్న విద్యార్థులతో పోటీపడి చదివి ర్యాంకులు సాధించడం మధిరకు గర్వకారణం అన్నారు. కలయిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టటం ఎంతో అభినందనీయం అన్నారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను గోల్డ్ మెడల్, మెమొంటో లతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కలియుక వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు వేమూరి సునీల్, ప్రధాన కార్యదర్శి ల్యాబ్ శ్రీనివాసరావు టీవీ రెడ్డి సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నర్సిహరెడ్డి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ నరసింహారావు,కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి మిర్యాల రమణ గుప్తా, కౌన్సిలర్ కోనా ధని కుమార్, వాసవి క్లబ్ పట్టణ మాజీ అధ్యక్షుడు రంగా శ్రీనివాసరావు,టిడిపి పట్టణ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, గడ్డం రమేష్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు కోనా జగదీష్, మైలవరపు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయండి

### అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**బాగ్ అంబర్ పేట్, మే 5 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు మద్దతుగా ఈ నెల 7వ తేదీన అంబర్ పేటలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ రోడ్ షో ఉంటుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. రోడ్ షో ఏర్పాట్లపై చర్చించేందుకు బాగ్ అంబర్ పేట్ బతుకమ్మ కుంటలోని హెటల్లో ఎమ్మెల్యే నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులతో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి దాసోజు శ్రావణ్, కార్పొరేటర్లు ఇ. విజయ్ కుమార్ గౌడ్,బి.పద్మవెంకటరెడ్డి, డివిజన్ అధ్యక్షులు సీహెచ్ చంద్రమోహన్, సిద్దార్థ్ ముదిరాజ్, మేడి ప్రసాద్ లతో పాటు పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 7వ తేదీన తిలక్ నగర్ రైల్వే బ్రిడ్జి (ఫీవర్ దవాఖాన చౌరస్తా) వద్ద సాయంత్రం ఈ రోడ్ షో పాయింట్ ఉంటుందని చెప్పారు. కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని కోరారు. పెద్ద ఎత్తున జన సమీకరణ ఉండాలని, గత అసెంబ్లీ ఎన్నికలకు ధీటుగా ఈ రోడ్ షో ను విజయవంతం చేయాలని తెలిపారు.

# పిల్లలు ప్రయోజకులైతేనే తండ్రికి గౌరవం



**మధిర, మే 5 (నిఘా న్యూస్):** సమాజాభివృద్ధిలో పాత్రికేయులు పాత్ర మరువలేనిదని మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్, కలియక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ళ బాలకోటేశ్వరావు అన్నారు. ఆదివారం కలియక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పనిలో నిరంతరం బిజీగా ఉంటారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో బాలస్వామి తన పిల్లల చదువుపై నిరంతరం దృష్టి సారించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించే విధంగా తీర్చిదిద్దటం ఎంతో గర్వకారణం అన్నారు. పిల్లల ప్రయోజకులైనప్పుడు తండ్రికి ఎంతో గౌరవం దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నేతలు వేమూరి సునీల్, జంగా నరసింహారెడ్డి, మిర్యాల రమణ గుప్తా, కోనా ధని కుమార్, చెరుకూరి కృష్ణారావు, గడ్డం రమేష్, చారుగుండ్ల నరసింహమూర్తి, యార్లగడ్డ నరసింహారావు, టీవీ రెడ్డి, పరంకుశం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

### హాజరైన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**తూప్రాన్, మే 5 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధి 10వ. వార్డులో బ్రాహ్మణపల్లిలో కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని విస్తృతస్థాయిలో చేయడం జరిగింది. బిసి వర్గానికి చెందిన నాయకుడు నీలం మధును ఆశీర్వదించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరిచిన ఐదు గ్యారంటీలతో ప్రజలు ఎంతో ఉత్సాహంతో ఉన్నారని మరొకసారి పార్లమెంటుకు నీలం మధును పంపి మెదక్ జిల్లా ప్రజా గొంతుకను పార్లమెంట్లో వినిపించే విధంగా ఆశీర్వదించాలని సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ పలేర్ల రవీంద్ర గుప్తా, రవీందర్ రెడ్డి శ్రీశైలం గౌడ్ రఘుపతి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో కొండల్ రెడ్డి ప్రచారం

### గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్, మే 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేస్తుంది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగుతుంది. హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 టు 7 వాకర్స్ తో కాకతీయ క్లబ్ లో మార్నింగ్ వాక్ లో భాగంగా ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డి, హబ్సిగూడ సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మల్కాజిగిరి పార్లమెంటు నుంచి సునీత రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి మన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. ఇప్పుడు సునీతని కూడా ఇదే తరహాలో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 టు 7 రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ జర్నలిస్టుల సమావేశాన్ని విజయవంతం చేయాలి



**కూకట్ పల్లి, మే 5 (నిఘా న్యూస్):** బి.సి జర్నలిస్టుల సమావేశం లకిడికపూల్ సెంట్రల్ కోర్ట్ హెటల్ లో మంగళ వారం నిర్వహించబడుతుందని సిలివేరు శ్రీశైలం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులు డా.కే లక్ష్మణ్ హాజరవుతారని తెలిపారు. సమాజాన్ని ప్రభావితం చేసే మేధావి వర్గమైన జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితులను అధిగమించడానికి జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి పరిస్థితుల్లో సమాజంలో బీసీ జర్నలిస్టుల పాత్ర, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీసీ జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని సిల్వేరి శ్రీశైలం కోరారు.

## ఉద్యమ కారుడిని గెలిపించుకుందాం

### టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు



**గంభీరావుపేట, మే 5 (నిఘా న్యూస్):** ఉద్యమకారుడైన కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని టెస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పేర్కొన్నారు.గంభీరావుపేట మండలం సంద్రలింగపూర్ గ్రామంలోని తుర్కసి పల్లి కాలనీలో స్థానిక నాయకులతో కలిసి వినోద్ కుమార్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకను గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ అహ్మద్,మహమ్మద్ అలీ,గడ్డి హరీష్,వహీద్ నవాజ్ తో పాటు మండల నాయకులతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ కు మద్దతుగా కాచిగూడ డివిజన్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్ తదితరులు.

*-కాచిగూడ, మే 5 (నిఘా న్యూస్):*

## వైసిపి తోనే సంక్షేమం సాధ్యం

### వైసీపీ అభ్యర్థులు సునీల్ కుమార్ యాదవ్ తెల్లం రాజ్యలక్ష్మి



**జీలుగుమిల్లి, మే 5 (నిఘా న్యూస్):** సంక్షేమ పథకాలను అవినీతి, పక్షపాతం లేకుండా పారదర్శకంగా ప్రజలకు అందించిన వైఎస్ జగన్ కు, ఇచ్చిన హామీ లను విస్మరించే చంద్రబాబుకు తేడా గమనించి ప్రజలు విజ్ఞతతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి సునీల్ కుమార్ యాదవ్, తెల్లం రాజ్యలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జీలుగుమిల్లి గ్రామాలలో టేకూరు ఆర్ అండ్ ఆర్,పి.అంకంపాలెం, కామయ్యపాలెం తరపుగూడెంలో ఆయనతో పాటు ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సారథ్యంలో రాష్ట్రం సంక్షేమ రాజ్యంగా అవతరించిందని అన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని తెల్లం రాజ్యలక్ష్మి, మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్ కోరారు. గ్రామాల్లోని ప్రజలు, మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు దర్భ గూడెం పంచాయతీ లో బైక్ ర్యాలీ కడప గడపకు ప్రచారం నిర్వహించిన కొల్లేరి రాంబాబు, రాఘవరెడ్డి ఆధ్వర్యంలో అభిమానులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడలోని గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఆదివారం అనుమతులు లేకుండా బోరు వేయడం జరిగింది. ఇవి వ్యవహారం పై స్థానికులు ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శలున్నాయి. పాఠశాల యాజమాన్యం వెయ్యి ఫీట్లకు పైగా లోతులో బోరు వేయడంతో భూగర్భ జలాలు ఇంకిపోతాయని వారు ఆందోళన వ్యక్తి పరిచారు. ఇకనైనా ఎమ్మార్వో సమస్యను పరిశీలించి బోరులు సీజ్ చేయాల్సిందిగా వారు అభ్యర్థించారు.

*-హైదరాబాద్, మే 5 (నిఘా న్యూస్):*

## కాంగ్రెస్ గెలుపు తెలంగాణ అభివృద్ధికి మలుపు

### పిఎంసి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీలత నాయక్



**మేడిపల్లి, మే 5 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ వార్డు లోని కాకతీయ నగర్ లో పిఎంసి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ రెండవ వార్డ్ ఇంచార్జ్ శ్రీలత నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత రెడ్డిని గెలిపించాలని కోరుతూ, కాంగ్రెస్ గెలుపు తెలంగాణ అభివృద్ధికి మలుపు అంటూ సాయి నగర్ కాలనీ, పంచవటి కాలనీలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్, ఆకుల రాజు, సుకుమార్, యాది రెడ్డి, యువ నాయకులు సుమేష్, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నందిత గౌడ్, మహిళా నాయకురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఈర్లపల్లి బొందయ్యకు సిపిఎం నివాళులు



**వలిగొండ, మే 5 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం సుంకి శాల గ్రామానికి చెందిన కామ్రేడ్ ఈర్లపల్లి బొందయ్య పార్థిక దేవంపై ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య కొండమడుగు నరసింహ జగదీష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరాజ్ బొందయ్యకు అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంకిశాల మాజీ సర్పంచ్ పైల్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి వారితో పాటు సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే క్రిష్టయ్య బుగ్గ చంద్రమౌళి పోచంపల్లి మండల నాయకులు ప్రసాదం విష్ణు కార్యదర్శి గూడూరు వెంకటరెడ్డి సహాయ కార్యదర్శి మంగ బాలయ్య నాయకులు వేముల నాగరాజు కాటపల్లి వెంకటేశం గోపగాని కుమార్ వేముల జ్యోతిబాస్ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో హరీష్ రావు భారీ రోడ్డు షో



**తూప్రాన్, మే 5 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో బస్టాండ్ ఆవరణలో భారీ రోడ్ షో ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహిస్తున్నారు. ఈ రోడ్ షో సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బలపరిచిన మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని అర్జించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపీగా నాకు టికెట్ ఇచ్చి నన్ను బలపరిచిన కేసీఆర్కు సదాకాల రుణపడి ఉంటానాన్ని ఈ జన సందోహాన్ని చూస్తే నాకు ఆనందం వేస్తుందని వారి మెజారిటీ ఖాయమని వేల సంఖ్యలో పాల్గొన్న రోడ్ షోలో వెంకటరామిరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ పార్టీని ఎండగడుతూ అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు నెలలు గడుస్తున్న ప్రజలకు చేసింది ఏమీ లేదని ఒరగ పెట్టింది ఏమీ లేదని వారు అమలుపరిచిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలాంటి అనుకూలమైనవి కాదని మేము అమలు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు భీమా పథకాలు మమ్ములను తారాస్థాయిలో నిలిపాయని తెలంగాణ రైతాంగాని దృష్టిలో పెట్టుకొని దేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రైతుబంధు రైతు బీమా సబ్సిడీ కింద విత్తనాలు అందించామని కానీ నేడు గమనిస్తే రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వమేదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పల్సిన సమయం ఆసన్నమైనదని ఇందుకుగాను ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట రామిరెడ్డిని గెలిపించాలని కోరారు.

# వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, మే 5 (నిఘా న్యూస్):** భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఎం.వి.పి.కాలనీలోని ఆయన నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించబోతోందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు. పార్టీ విజయానికి కష్టపడిన ప్రతి కార్యకర్తకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. పొట్నూరు గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రఘుమజ్జి వెంకట్రావు, డ్వాక్రా లీడర్ కొవ్వాడ భారతి, సర్పంచ్ గా పోటీ చేసిన రఘుమజ్జి అప్పలరాజు, రఘుమజ్జి బంగారు నాయుడు, అయినాడకు చెందిన పూసర్ల సూర్యనారాయణ, దువ్వు శంకర్, పినింటి రాజబాబు, నీలారి రమణ, దువ్వు శివ, పూసర్ల ఆదిబాబు, దువ్వు శ్రీను, నవీన్, పిన్నింటి జగదీష్, దువ్వు రాజు, అప్పలనాయుడు, అప్పలరాజు, పిన్నింటి భాను, ఈగల వాసు, దువ్వు మణికంఠ, ఎన్. ప్రకాష్, మధురవాడ ధర్మపురి కాలనీకి అధ్యక్షురాలు, జిల్లా వెలమ సంఘం నాయకురాలు అమ్మాజి, మాజీ ఎంపీపీ గోపీరాజు ఆధ్వర్యంలో పద్మనాభం విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వేము అప్పలాచారి, ఉపాధ్యక్షుడు వేము ఈశ్వరరావు సహా 200 మంది సభ్యులు పార్టీలో చేరారు. 98 వార్డు కార్పొరేటర్ పిసిని వరహా నరసింహం ఆధ్వర్యంలో ఆదివారం పలువురు యువకులు టిడిపిలో చేరారు. వారికి పసుపు కండువాలు వేసి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో బంతి ఈశ్వరరెడ్డి, గనిరెడ్డి జ్ఞానేశ్వరరావు, నేమాలి లోకేష్, కాండ్రేగుల ఉమా మహేష్, దమ్ము అప్పలరాజు, చైతన్య రెడ్డి, గౌరి శంకర్, సుమంత్, సాయి కుమార్, గణేష్, సూరిబాబు, త్రినాథ్, బంతి చైతన్య, ఆర్.కుమార్, సీహెచ్.రాజు తదితరులు ఉన్నారు. భీమిలి టిడిపి ఇంచార్జీ కోరాడ రాజబాబు పాల్గొన్నారు.

## మోహిత్ రెడ్డిని గెలిపించండి.. పాకాల సర్పంచ్ కస్తూరి



**చంద్రగిరి, మే 5 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల పంచాయతీ కమతంపల్లిలో ఆదివారం సర్పంచ్ కస్తూరి స్థానిక నాయకులు గోపి, రమేష్ లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి గడపకు వెళ్లి సంక్షేమం, చేసిన అభివృద్ధిని వివరించారు.తండ్రికి తగ్గ తనయుడుగా జనం ముందుకు వచ్చిన తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఈ నెల 13న జరిగే పోలింగ్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన చేసిన మేలును తలుచుకున్న కొంత మంది మహిళలు, వయో వృద్ధులు తప్పకుండా చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి మంచి జరుగుతుందని ఆశీస్సులు అందించారు. ఏ కష్టం వచ్చినా అడగకనే అన్నీ ముందుండి సాయం చేసే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డిని పెద్ద మనస్సుతో ఆదరించాలని,ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని పాకాల సర్పంచ్ కస్తూరి,స్థానిక నాయకులు గోపి, రమేష్ లు విజ్ఞప్తి చేశారు.యువకుడు,చదువుకున్న వ్యక్తి,పెద్దల పట్ల గౌరవం కలిగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు సేవ చేసేందుకు రావడం అభినందనీయం అంటూ తమ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### కాంగ్రెస్ లో చేరిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల సురేందర్



**పెద్దపల్లి, మే 5 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్.పెద్దపల్లి పట్టణంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీని వీడి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల సురేందర్. బిఆర్ఎస్ నాయకులు అమలపురపు ఆనంద్, సుధాకర్ జయ ప్రకాష్, సుధాకర్ శ్రీకాంత్, దేవనంది సంతోష్, కొట్టే రవి, అడప సంతోష్, అన్వర్, రాజు, దత్తు, సంతోష్, చెలుకల సదయ్య, ఎస్.కే ఆరిఫ్, చారీ, జావేద్, సోమ శ్రీకాంత్, మాడిషెట్టి తిరుపతి, తాళ్ళ కళ్యాణ్, దేవనంది నవీన్, దేవనంది దేవరాజు, వరాల శ్రవణ్, భుత్కూరి రాజు, వారితో పాటు 150 మంది పై చిలుకు బిఆర్ఎస్ కార్యకర్తలు వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, విజయాలకు కృషి చేయాలని కోరిన ఎమ్మెల్యే విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్, జెడ్పీటీసి లు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్వల్ ను తక్షణమే అరెస్ట్ చేయాలి

### కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న



**రామడుగు, మే 5 (నిఘా న్యూస్):** లైంగిక వేదింపులకు పాల్పడిన కర్ణాటక రాష్ట్రంలోని హాసన్ పార్లమెంట్ సభ్యుడు ప్రజ్వల్ రేవన్న ను తక్షణమే అరెస్ట్ చేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న ఆధ్వర్యంలో ఆదివారం రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో నల్ల రిబ్బన్ లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజ్వల్ రేవన్న లైంగిక వేదింపుల వీడియోలను బహిర్గతం చేసిన మహిళలను వేధిస్తున్నారని తెలిపారు. ఈ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు చేసి ప్రజ్వల్, రేవన్నను వెంటనే భారత దేశానికి రప్పించి విచారించి వారితో పాటు ఈ హేయమైన చర్యలకు బాధ్యులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యదర్శి నేరెళ్ళ కవిత, మాజీ వార్డు సభ్యులు పొన్నం పుష్పలత, కాంగ్రెస్ పార్టీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్, సాయిబాబా నగర్ కాలనీలలో దేపా భాస్కర్ రెడ్డితో కలిసి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి ఎల్మెటి అమరేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకా ఉపేందర్ రెడ్డి లక్ష్మణ్ కళ్యాణ్ రాజు నాయక్, రేణుక, సరస్వతి, సంతోష, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

*-బాలాపూర్, మే 5 (నిఘా న్యూస్):*

## మార్క్సిజం అమలుతోనే సమన్యాయం

### ఘనంగా కారల్ మార్క్స్ 206వ జయంతి



**జీలుగుమిల్లి, ఏప్రిల్ 5 (నిఘా న్యూస్):** మార్క్సిజం అమల ద్వారానే సమాజం మార్పు చెందుతుందని సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎన్ వి అప్పారావు అన్నారు. కార్ల మార్క్స్ 206 జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో మార్క్స్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్ల మార్క్స్ ఆశయాలు అమలు చేస్తామని ఎర్రజెండా వర్ధిల్లాలని నినాదాలు చేశారు అనంతరం జరిగిన సభలో ఎన్ వి అప్పారావు మాట్లాడుతూ మనిషి తాను ఈ రంగంలో పని చేస్తే ఆ రంగంలో ప్రావీణ చెందుతాడని గొప్ప పేరు వస్తుందని కానీ సమాజ మార్పు కోసం పనిచేస్తే సమాజం ఉన్నంతవరకు ఉంటారని ఆయన అన్నారు. గడచిన వెయ్యేళ్ల కాలంలో మార్క్స్ అంతటి మేధావి పుట్టలేదని మార్క్స్ జర్నీ నేటి యువత అధ్యయనం చేయడం ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజ అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ సీత వెంకటలక్ష్మి షర్మిల సూర్యకుమారి అక్బర్ తదితరులు ఉన్నారు.



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మహిళా నాయకురాలు నిరంజన మనుమని నామకరణ మహోత్సవానికి టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు హాజరయ్యారు. వీరి వెంట సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు, బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ నేతలు కొమిరి శెట్టి లక్ష్మన్ గంధ్యడపు రాజు,ఎగదండీ స్వామి ఎడబోయిన రాజు గడ్డి హరీష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.


*-గంభీరావుపేట, మే 5 (నిఘా న్యూస్)*

## స్వేచ్ఛగా ఓటు వేయండి



**విశాఖపట్నం, మే 5 (నిఘా న్యూస్):** నిర్భయంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని అల్లూరి జిల్లా కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ మంప ఎస్సై లోకేష్ కుమార్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో పోలీస్ కవాతు నిర్వహించిన అనంతరం ఓటు వేయడం మన ప్రాథమిక హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయడానికి ముందుకు రావాలని సూచిస్తూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. పోలీస్ బలగాలు సిబ్బంది కవాతులో పాల్గొన్నారు.

## సబితా రెడ్డి జన్మదినం సందర్భంగా పూజలు



**బాలాపూర్, మే 5 (నిఘా న్యూస్):** మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి, ఇంకెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకున్నట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం డైరెక్టర్ మేకల యాదగిరి, మీర్ పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్దాల లార్డ్స్ బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ జిల్లెలగూడ వెంకటేశ్వర స్వామి టెంపుల్ మాజీ ఇన్చార్జి చైర్మన్ బొమ్మర బోయిన యాదగిరి ముదిరాజ్ డైరెక్టర్ జ్ఞానేశ్వర్ చారి కాంటెస్టెడ్ కార్పొరేటర్స్ ఒంటేరు నర్సింహారెడ్డి, దయానంద్ ముదిరాజ్ బలరాం, సత్యం రాచర్ల ప్రవీణ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ వీర రాఘవరెడ్డి ఐతరాజు వెంకటేష్, జక్కుల గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటలను గెలిపించాలని విస్తృత ప్రచారం



**చిలుకా నగర్, మే 5 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్ లో బిజెపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మరోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి మోదీని ప్రధాని చేయడంకోసం మల్కాజిగిరిలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం చిలుకానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో బాలాజి ఎన్లేవ్, నార్త్ కళ్యాణ్ పురిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే చెత్త బుట్టలో వేసినట్లే అని పది సంవత్సరాల కుంటుబ అవినీతి, నియంతృత్వ పాలనకు తెలంగాణ సమాజం చరమగీతం పాడారు. అమలు కానీ హామీలు ఇచ్చిన కెసిఆర్ ను ప్రజలు ఇంటికి పంపించారని ఇంకా కాంగ్రెస్ హామీలు నీటి మీద రాతలుగా మిగిలాయి. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తనని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టిండు బైలు మీదా ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లాడం తథ్యం రాబోయే రోజుల్లో కాంగ్రెస్ తెలంగాణలో కనుమరుగు అవ్వడం ఖాయమని గోనె శ్రీకాంత్ అన్నారు. బిజెపికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందిని ఖచ్చితంగా బిజెపి ఈసారి 400 పైచిలుకు సీట్లు సాధిస్తుందని గల్లీలో ఎవరూ ఉన్న ఢిల్లీలో మాత్రం మోడీ ఉండాలని దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని గోనె శ్రీకాంత్ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశంలో చేసిన అభివృద్ధి సంక్షేమం పది సంవత్సరాల్లో సాధించిన విజయాలను తెలియజేస్తూ ఈటెల రాజేందర్ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను ఓటర్లకు తెలుపుతూ పేదప్రజల ఆశజ్యోతి తెలంగాణ ఆశకిరణం ఉద్యమ నాయకుడు ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో పార్లమెంట్ కు పంపిస్తామని తెలంగాణలో బిజెపి మెజారిటీ స్థానాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పారుపాటి రాంరెడ్డి, కావలి నర్సింహా పోనబోయిన సుధాకర్, ఎక్కలదేవి నర్సింహా, కాసుల రామకృష్ణ గౌడ్, పెరుమాళ్ శివ కుమార్, సబ్బని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొణిజర్లలో బిఆర్ ఎస్ అభ్యర్థి నామ రోడ్డు షో



**ఖమ్మం, మే 5 (నిఘా న్యూస్):** ప్రజలు కాంగ్రెస్ మోసాన్ని పసిగట్టారు.ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కొణిజర్లలో పెద్ద ఎత్తున రోడ్డు షో నిర్వహించారు.ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ అలివికాని హామీలతో ప్రజల్ని మోసం చేసి,బురిడీ కొట్టించిన కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు ఎన్నికలు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎంతో విలువైన ఓటుతో మోసకారి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని అన్నారు. రెండు సార్లు ఎంపీగా గెలిపించి పార్లమెంట్ కు పంపితే పెద్ద ఎత్తున అభివృద్ధి చేశానని, జిల్లాకు రూ.8వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకువచ్చానని చెప్పారు.తెలంగాణ,జిల్లా ప్రయోజనాలు కాపాడబడాలంటే బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ లో ఉండాలని, లేకుంటే తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.జిల్లా రైతు బిడ్డనైన తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు.తన తండ్రి నామ ముత్తయ్య పేరు మీద ట్రస్ట్ పెట్టి పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని తెలిపారు. పేదలకు అండగా ఉండి అదుకున్నానని, సంపాదించిన దానిలో కొంత తన కుటుంబానికి పెట్టుకున్నట్లు తన ప్రజలకు పెట్టుకుంటూ వారితో మమేకమై ఉన్నానని చెప్పారు. ఇంటింటికి వెళ్లి తలుపు తట్టి ప్రజల్ని మేలుకొల్పి, తన విజయానికి కృషి చేయాలన్నారు. మీ బిడ్డను ఇప్పుడు కాపాడుకోండి. ఐదేళ్లు నేను కడుపులో పెట్టుకుని కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జెట్పీటీసీ కవిత, ఆర్జేసీ కృష్ణ, పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిబిసి ఆదివారం వేడుకలు



**కోరుకొండ, మే 5 (నిఘా న్యూస్):** ప్రతి ఏడాది వేసవి లోనిర్వహించే చిన్న బిడ్డల వేసవి తరగతులను స్థానిక పాస్టరమ్మ నిస్సి నిహారిక ప్రారంబించగా. ప్రతి దినము సాయంత్రం 4:00 నుండి 7:00 వరకు దేవాలయం లో వాటిని సండే స్కూల్ టీచర్లు డైవ ఆకర్షన్, రమ్య, అర్చన, హాజీర, అఖిల, కుమారి, పాస్టరమ్మ నిహారిక ఆధ్వర్యంలో నిర్వహించారు. సిబిసి ముగింపు వేడుకలను సిబిసి ఆదివారంగా జరిగించారు. ట్రైనింగ్ పాస్టర్ రాజకిషోర్ వర్తమానం అందించారు ఆరాధన దేవుని మహిమార్థమై ఘనముగా జరిగింది. ఈ వారం రోజులు నేర్చుకున్న అనేక కార్యక్రమాలను అందరి ముందు వారు ప్రదర్శించారు. అనంతరం వారికీ బోజనాలను సంఘ సభ్యులు ఏర్పాటు చేసారు. రెవ కృపా విల్సన్ సిరింగి డెలిగేట్ ప్రవీణ్ ట్రెజరర్ ఎజ్రా పిసిసి వరదానం, డేవిడ్ తెలిపారు. సంఘ సభ్యులు వారికి రోజు స్నాక్స్ ఏర్పాటు చేసారు. ఏలూరి లింకన్ వారి కుమార్తె తబిత పదవ తరగతి పరీక్షలలో ఫస్ట్ స్కూల్ వచ్చినందుకు ఫలహారం ఏర్పాటు చేశారు. పాస్టర్ కృపా విల్సన్ దీవెనతో ఈ ఆరాధన ముగించబడినది. ఈ కార్యక్రమలో బాల చిట్టి వినీత్ రాజ్ కుమార్ అభి అవినాష్ అనిల్ రమ్య తదితురులు పాల్గొన్నారు.

## తల్లాడలో హెూరెత్తిన బీజేపీ ప్రచారం

### డప్పు వాయిద్యాలు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికిన మహిళలు



**తల్లాడ, మే 5 (నిఘా న్యూస్):** ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు ఆదివారం తల్లాడలో చేపట్టిన ప్రచారం హెూరెత్తింది. తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండ్ర వినోద రావు హాజరై ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కేంద్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. దేశ ప్రజల కలల కన్నా రామాలయాన్ని నిర్మించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు. కార్పొరేట్ శక్తుల ఆట కట్టించి ప్రతి ఒక్కరికి మేలు జరిగే విధంగా పథకాలు తెచ్చారన్నారు. కేంద్రంలో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికార చేపట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజల కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత గ్యారెంటీ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలు మోసం చేసిందని విమర్శించారు. గ్యారెంటీ పథకాలు నీటికి నోచుకోలేదు. టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర అప్పుడు పాలయ్యింది. కేంద్రంలో బిజెపి 400 సీట్లు గెలవడం ఖాయమని ఖమ్మం జిల్లాలో తనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తన గెలుపు ఖాయమని అన్నారు. ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తొలుత మహిళలు డప్పు వాయిద్యాలు మేళతాళాల నడుమ ఆయనకు ఘన స్వాగతం పలికారు. తల్లాడ చరిత్రలో బిజెపికి ఎన్నడూ లేని విధంగా ప్రజలందరూ బ్రహ్మరథం పట్టారు. తాండ్ర వినోద రావు ఓపెన్ టాప్ జిపు పై ఉండి ప్రజలకు అభివాదం చేస్తూ ప్రతి ఒక్కరూ పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు నంబూరు రామలింగేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, ఎంపీటీసీ చల్లా తిరుమల దేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు చల్లానాగులు, ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్, టిడిపి అభిమానులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వంశీ గెలుపు కోసం విస్తృత ప్రచారం



విశాఖపట్నం, మే 5 (నిఘా న్యూస్): 35 వార్డుకు చెందిన దుర్గాలమ్మ గుడి ఆటో స్టాండ్ డ్రైవరస్ జనసేన పార్టీలో చేరారు. ఆటో స్టాండ్ యూనియన్ ముఖ్య సభ్యులు మహేష్ అప్పలరాజు రామ కొండలరావు సిహెచ్ శ్రీను సంతోష్ రంగా తులసి శ్రీను ప్రేమ్ తదితరులు వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. మా ఆటో యూనియన్ వాళ్లకి ప్రస్తుతం ఎమ్మెల్యే అయినటువంటి వాసుపల్లి గణేష్ కుమార్ ఎటువంటి న్యాయం చేయలేదని మా యూనియన్ కి వంశీకృష్ణ వల్లే న్యాయం జరుగుద్దని విశ్వసిస్తున్నామని మా అందరి కుటుంబాలు వంశీకృష్ణ గెలుపుకి కృషిచేసి అత్యధిక మెజారిటీ వచ్చేలాగా పని చేస్తామన్నారు.

## పెద్దఅంబర్ పేటలో కాంగ్రెస్ ప్రచారం



**అబ్దుల్లాపూర్ మెట్, మే 5 (నిఘా న్యూస్):** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 4వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజయేందర్ రెడ్డి కోరారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి బంధువులతో కలిసి ఆదివారం కౌన్సిలర్ విద్యా విజయేందర్ రెడ్డి వార్డులో మైత్రి లహరి, నిత్య కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు, కాలనీవాసులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో రైతుల ఇక్కట్లు



**దేవరుప్పుల, మార్చి 5 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో సాయంత్రం విపరీతంగా గాలి, వర్షం కురవడం వలన వరి కొనుగోలు కేంద్రాలో మ్యాచర్ కోసం ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసి రైతులు నష్టపోవటం జరిగింది.ఈ నష్టానికి పరిహారం ప్రభుత్వం చెల్లించాలని రైతులు కోరారు.



కుత్బుల్లాపూర్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కాలనీ సభ్యులని కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

*-కుత్బుల్లాపూర్, మే 5 (నిఘా న్యూస్):*

## పట్నంను గెలిపించాలని పన్నాల ప్రచారం



**మేడిపల్లి, మే 5 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ వార్డు లో పిఎంసి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరు పాండు రంగారెడ్డి వంగాల సతీష్, శ్రీనివాస్ కురుమ, రాధాకృష్ణ గౌడ్, నరేందర్, చంద్రకళ, బుర్ర ఆమని, ప్రీతి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను గెలిపించాలని ఎంపీటీసీ భీమగౌని ప్రచారం



**అబ్దుల్లాపూర్ మెట్, మే 5 (నిఘా న్యూస్):** భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కూమార్ రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ ఆదివారం కుత్బుల్లాపూర్ గ్రామంలో గ్రామ ఎంపీటీసీ భీమగౌని భాస్కర్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చామాల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకొని అభివృద్ధిని సాధించుకుందామని అన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే భువనగిరి పార్లమెంట్ నుంచి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుర్వి ప్రవిణ్ గౌడ్, ప్రదాన కార్యదర్శి కోంద్ర ఏలమయ్య, సినియర్ నాయకులు బ్రహ్మాచారి, మబ్బు శేఖర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలో రోడ్డు ప్రమాదం లో గాయపడిన వారిని తన వాహనంలో దవాఖాన కు తరలించి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ప్రమాదాల్లో గాయపడి సాయం కోసం ఎదురుచూస్తున్నవారికి ఆపన్న హస్తం అందివ్వాలని తన చేతల ద్వారా చాటి చెప్పారు.మెరుగైన వైద్యం అందించాలని అపెక్స్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి విజ్ఞప్తిచేశారు. గాయపడిన వారికి వైద్యపరమైన సేవలను దగ్గరుండి చూసుకోవాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.**

*-పీర్జాదిగూడ, మే 5 (నిఘా న్యూస్):*

## ముజ్జుగూడెం కాంగ్రెస్ లో చేరికలు



**నేలకొండపల్లి, మే 5 (నిఘా న్యూస్):** మండలంలోని ముజ్జుగూడెం గ్రామానికి చెందిన 25 బీఆర్ఎస్ కుటుంబాల వారు సీనియర్ నాయకులు వేగినాటి లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఆదివారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే లక్ష్యంతో అంతా హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో గంధం నాగరాజు, సీమ విజయ్, సీమ బాబు, భాస్కర్, మోకాలు రాములు, యాతాకుల రాజా, శ్రీనివాసరావు, నారాయణ, గోవిందు, నాగేంద్ర తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలి కూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై శిక్షణ



**నారాయణపేట, మే 5 (నిఘా న్యూస్):** ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాన్డమైజేషన్ తర్వాత కేటాయించిన పి.ఒ లు సహాయ పి ఓ లకు ఎన్నికల నిర్వహణ ఈవిఎంల పై నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కో తరగతి గదిలో కొంత మంది పి.ఒ, సహాయ పి.ఒ లకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ రోజున పాటించాల్సిన బాధ్యతలు, చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుమోహన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్



**కొత్తపేట, మే 5 (నిఘా న్యూస్):** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు ఈ ఓటింగ్ ప్రక్రియలో తమ ఓటును వినియోగించుకున్నారు. సాయంత్రం కల్లా 755 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి జీవివి సత్యనారాయణ తెలిపారు.

## వైసీపీలో చేరిన క్షత్రియ ప్రముఖులు



**అత్రేయపురం, మే 5 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం గ్రామంలో వైసీపీ ముఖ్య అనుచరులు, గాదిరాజు వరప్రసాద్ రాజు,గాదిరాజు భరద్వాజ్, వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్) బ్రదర్స్,వేగ్నేశ్న ప్రసాదరాజుముదునూరి సుబ్బరాజు, దండు సుబ్బరాజు, ముదునూరి రామభద్రరాజు, ముదునూరి శ్రీనివాసరాజు సాగి చక్రవర్తి వర్మ మొదలగువారు పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పరిపాలనా దక్షతపైన, నియోజకవర్గంలో పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని సత్యానందరావు హామీ ఇచ్చారు.



అలనాడు కృష్ణార్జునులు సైతం ఇలాగే ఉన్నారేమో అన్న చందంగా అచ్చంగా అలాగే కనిపించే ఈ దృశ్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఔరా... అసలు ఎప్పటిది ఫోటో అనుకుంటున్నారా.. అదేనండి బాబు 5వ తేదీ ఆదివారం ఎర్రవల్లిలో ఎంపీ ఎలక్షన్ల ప్రచారం నిమిత్తం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిని వనపర్తి ముద్దుబిడ్డ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తానే రథసారధిగా మారి డప్పు వాయిద్యాల మధ్యన ఎద్దుల బండిపై సమావేశానికి తీసుకెళ్లాడు.

–పెబ్బేరు, మే 5 (నిఘా న్యూస్):

## నేడు శిష్టికరణ ఆత్మీయ సమ్మేళనం



**విశాఖపట్నం, మే 5 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ శిష్టికరణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ కే.అనూష పట్నాయక్ ఆధ్వర్యంలో శిష్టికరణల ఆత్మీయ సమ్మేళనం ను మురళి నగర్ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి విశిష్ట అతిథులుగా విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు పాల్గొంటున్నారు. ఈ సమావేశం కు విశాఖ శిష్టికరణ బంధువులు మరియు వారి కుటుంబాలతో పాటు వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా అనూష పట్నాయక్ ,కే మహంతి పేర్కొన్నారు.

## వేల కోట్లతో.. తెలంగాణను అభివృద్ధి చేసిన కిషన్ రెడ్డి

### తెలంగాణ రాష్ట్ర రజక మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మల్లేశ్వరపు రాజేశ్వరి





**సికింద్రాబాద్, మే 5 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని మెట్టుగూడలో తెలంగాణ రాష్ట్ర రజక మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మల్లేశ్వరపు రాజేశ్వరి తన అనుచరులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. సికింద్రాబాద్ నుండి కిషన్ రెడ్డిని పార్లమెంటుకు పంపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి వేలకోట్ల రూపాయలతో తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని ఆమె ప్రశంసించారు. గతంలోని కెసిఆర్ ప్రభుత్వం కేంద్రానికి సహకరించక పోవడం కారణంగా అనేక అభివృద్ధి పనులు నిలిచి పోయాయని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయినా రాజకీయాలకు అతీతంగా తగిన స్థలం నిధులు సమకూర్ ఇస్తే కేంద్రం మరింత అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు.ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ స్టేట్ కో కన్వీనర్, రజక కమ్యూనిటీకి పార్లమెంట్ ఇన్చార్జి రాజేశ్వరి ఆదివారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పర్యటించి రజకులకు బిజెపి చేసిన మేలును గూర్చి వివరించారు. రజకులంతా కలిసి కిషన్ రెడ్డిని గెలిపించుకోవాలని ఆమె కోరారు.



పాడేరు పరిధిలో తెలుగుదేశం బిజెపి అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మర్ల మణి తన అనుచరులతో కలిసి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అవినీతి పాలన కారణంగా అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురైనారని ఆవేదన వ్యక్తపరిచారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రాణంతో సమానమైన పోలవరం ను పూర్తి చేయడంలో జగన్ సర్కార్ విఫలమైందని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీలు సర్పంచులు మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

–పాడేరు, మే 5 (నిఘా న్యూస్):

# విశాఖలో మంత్రి అమర్ నాథ్ రోడ్డుషో

**విశాఖపట్నం, మే 5 (నిఘా న్యూస్):** ఎన్నికల ప్రచారం ముగింపు సమయం దగ్గర పడుతుండటంతో, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. నియోజకవర్గంలోని పెదగంట్యాడ మండలంలో అమర్నాథ్ ఆదివారం పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో రోడ్డుషో నిర్వహించారు. ఈ మండలానికి చెందిన యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ బైక్ ర్యాలీ బీసీ రోడ్లో టిఎన్ఆర్ స్కూల్ వద్ద ప్రారంభమైంది. మంత్రి అమర్నాథ్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి సమతానగర్, వెంపలనగర్, నెల్లిముక్కు నడుపూరు, పెదనడుపూరు, హౌసింగ్ బోర్డ్ కాలనీ, బర్మా కాలనీ, సీతానగరం, అయ్యన్న పాలెం తదితర ప్రాంతాల మీదుగా బైక్ ర్యాలీ సాగింది. ఇందులో 74, 75, 76 వార్డులుకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ రోడ్ షో కు స్థానికుల నుంచి కూడా మద్దతు లభించింది. మహిళలు ఫ్యాన్ గుర్తు చూపిస్తూ అమర్నాథ్కు జై కొట్టారు. ర్యాలీ ఆద్యంతం మంత్రి



అమర్నాథ్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మన ప్రభుత్వమే మళ్ళీ వస్తోంది రోడ్ షో అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రోడ్ షోలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్ షోకు అపూర్ స్పందన లభించిందని అని చెప్పారు. మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని అమర్నాథ్ చెప్పారు. ఈనెల 7వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గాజువాక వస్తున్నారని, మధ్యాహ్నం 3 గంటలకు జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి సభ తర్వాత 8 9 10 తేదీల్లో కూడా రోడ్ బైక్ ర్యాలీతో రోడ్షోలు నిర్వహిస్తామని అమర్నాథ్ తెలియజేశారు. గడిచిన ఐదు సంవత్సరాలలో ఎమ్మెల్యే నాగిరెడ్డి గాజువాక నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చేశారని తనను కూడా ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మోడల్ సిటీగా తయారు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య, మాజీ మేయర్ పులుసు జనార్దన్ రావు, గాజువాక నియోజకవర్గం పరిశీలకులు తిప్పల దేవేందర్ రెడ్డి, మొల్లి చిన్న యాదవ్, దొడ్డి రమణ, మంత్రి శంకర్ నారాయణ, సన్నీ, బుజ్జి, ఎన్ ఎస్ ఎన్ రెడ్డి, గొరుసు రామలక్ష్మి, రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ పిఆర్ పాత్రుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ

- కాంగ్రెస్ పాలన మొత్తం అవినీతి రాజ్యం
- గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్



**తాండూరు, మే 5 (నిఘా న్యూస్):** గత కాంగ్రెస్ పాలనలో అవినీతి రాజ్యమేలిందని, మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అవినీతి పాలనతో నిండిపోతుందని గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున యువకులతో తాండూరు పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరా చౌక్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, చేవెళ్ళ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై సభను ఉద్దేశించి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ధర్మానికి కట్టుబడి ఉన్నదని తెలిపారు. బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేవునితో సమానం అని కొనియాడారు. బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలతో కోరారు. బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సేవాగుణం గల నాయకుడని, వారి సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే కాంగ్రెస్ ప్రధానమంత్రిగా పప్పు రాహుల్ గాంధీ అవుతాడని, దీంతో పాకిస్తాన్ వాసుల టెర్రరిజం పెరుగుతుందని మండిపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పాకిస్తాన్ తోక ముడుచుకుని ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వంలో పాకిస్తాన్ ఆటలు సాగవని పేర్కొన్నారు. త్రిబుల్ తలాఖ్ తెచ్చిన ఘనత బిజెపి పార్టీకి దక్కిందని వెల్లడించారు. బిజెపి పార్టీకి ప్రజలు యువకులు ఆదరిస్తున్నారని తెలిపారు. కావున మే నెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థి అయిన కొండ విశ్వేశ్వర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించాలని ప్రజలతో కోరారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓట్ల గురించి రూపాయలు పంపిణీ చేస్తారని, వారు పంపిణీ చేసిన అవినీతి సొమ్మును తీసుకొని బిజెపి పార్టీకి ఓటు వేయాలని ప్రజలతో కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ నవ్వుల దినోత్సవం



### పెవిలియన్ గ్రౌండ్ లో వరల్డ్ లాఫింగ్ డే

**ఖమ్మం, మే 5 (నిఘా న్యూస్):** ఆరోగ్యవంతమైన జీవితానికి నవ్వు ఎంతో ఉపయోగపడుతుందని బెంగళూరు లాఫ్టర్ యోగా యూనివర్సిటీ ట్రైనర్ తెలంగాణ యోగా సంఘం అధ్యక్షులు, న్యాయవాది మరికంటి వెంకట్ తెలిపారు. ఆదివారం ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ యోగ సంఘం అధ్యక్షులు మరికంటి వెంకట్, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొండమీది వెంకట్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచశాంతికై నవ్వుదాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 1995 సంవత్సరంలో మే మొదటి ఆది వారాన్ని నవ్వు దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. దీనికి ప్రధాన కారణము భారతీయుడైన డాక్టర్ మదన్ కటార్య బొంబాయి ఫిజీషియన్ తను శాస్త్రీయ పరిశోధనలు జరిపి డబ్ల్యూహెచ్ కి సమర్పించిన మొదట వాళ్లు నవ్వు దినోత్సవాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. తను బెంగళూరు లాఫ్టర్ యోగ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ స్థాపించి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా సుమారుగా 200 క్లబ్ లను స్థాపించి దేశ విదేశాల్లో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు అని తెలిపారు. ఈనేపథ్యంలోనే ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు ప్రపంచ నవ్వు దినోత్సవం జరుపుకుంటున్నామని ఖమ్మం నగరంలోనే కాకుండా అన్ని ప్రాంతాల్లో 10 నుంచి 15 వరకు లాఫ్టర్ క్లబ్ లు నడుస్తా ఉన్నాయి అన్నారు. ఈ ప్రపంచ నవ్వుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పెవిలియన్ గ్రౌండ్లో వెంకటన్న నవ్వు – నవుమా ద్వి శతక పద్య మంజరి జీవనానంద యోగ వాచక ముద్రల వైద్య గ్రంథ రాజ పుస్తకం ఆవిష్కరించారు. పుస్తకాలు అందరికీ ఉచితంగానే అందిస్తామని మరికంటి వెంకట్ న్యాయవాది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ట్రెజరర్ పి.సుదర్శన్, రామనాథం, యం.దామోదర్ రెడ్డి, తాల్లూరి వేణు, డాక్టర్ సీతయ్య, లకారం ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్, అధ్యక్షులు. డి.పూర్ణచందర్, సెక్రటరీ. జనార్దన్, వెంకన్న, ఖాదర్, జ్యోతి, మాధవి, సత్యవతి, కళావతి, సౌజన్య, రజని, సబిత తదితరులు పాల్గొన్నారు.

## ఈతకోటలో.. ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి ప్రచారం



**రావులపాలెం, మే 5 (నిఘా న్యూస్):** రావులపాలెం మండలం కొమరాజులంక, ఈతకోట గ్రామలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతీ గడపలో ప్రజలు చిర్ల జగ్గిరెడ్డికి నీరాజనాలు పలికారు. వైసిపి ప్రభుత్వం మరలా ఏర్పాటు అయిన తరువాత సంక్షేమ పథకాలు గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా నేరుగా ప్రజల ఇండ్ల వద్దకే అందిస్తామని ఇచ్చిన హామీలు అమలు చేసి నమ్మి గెలిపించిన ప్రజలకు మంచి చేసే జగనన్నను, తనను, ఎంపీగా రాపాక వరప్రసాద్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.



జగిత్యాల బస్సు యాత్రలో కొండగట్టు వద్ద రోడ్డు పక్కన ఆగి చాయ్ తాగిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమ అభిమాన నేతను చూసి ఫోటోలు, సెల్ఫీలు దిగిన పలువురు యువకులు అభిమానులు.

–జగిత్యాల, మే 5 (నిఘా న్యూస్):

## ఆటో కార్మికులకు అండగా ఉంటాం

### ఐఎన్ టీయూసీ ఆత్మీయ సమ్మేళనంలో రఘురాం రెడ్డి

ఖమ్మం, మే 5 (నిఘా న్యూస్): ఆటో కార్మికులందరికీ ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తామని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఎస్ఆర్ కన్వెన్షన్ లో సంఘం ఆత్మీయ సమ్మేళనానికి హాజరై ప్రసంగించారు. రాయితీలు అందేలా చూస్తామని, సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని తెలిపారు.అందరూ తమ గ్రామాల్లో కాంగ్రెస్ తరఫున విస్తృత ప్రచారం చేయాలని, భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎన్నికలు ముగిశాక అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్ళు మంజూరు చేయిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, ఐఎన్ టీయుసీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, వివిధ అడ్డాల నుంచి ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేటీఆర్ రేవంత్ రెడ్డి మధ్య చీర పంచాయితీ



**హైదరాబాద్, మే 5 (నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ తెలంగాణలో ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలోనే రాజకీయ నేతల మధ్య విమర్శల్లో డోసు కూడా పెరిగింది. ఒకరిపై ఒకరు ఘాటు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య మాటల తూటాలు పేలుతున్నారు. ఒకరిపై ఒకరు ఘాటుగా విమర్శలు చేసుకోవటమే కాదు సవాళ్లు కూడా విసురుకుంటున్నారు. ఈ క్రమంలోనే నిర్మల్‌లో నిర్వహించిన జనజాతర సభలో ప్రసంగిస్తూ కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కాలేదంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ "నువ్వు చీర కట్టుకుని ఆడపిల్లలా మంచిగా తయారై ఆర్టీసీ బస్సు ఎక్కు కండక్టర్ నిన్ను టికెట్ డబ్బులు అడిగితే ఆరు గ్యారంటీలు అమలు కాలేదని అప్పుడు ఒప్పుకుంటాం లేకుంటే తాము ఇచ్చిన హామీలు అమలు అయినట్లే, అంటూ కేటీఆర్‌కు తనదైన శైలిలో రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. అయితే, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ కూడా అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. అదే నిర్మల్ సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఆడబిడ్డకు నెలకు 2500 తమ అకౌంట్లో వేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని కోట్ చేస్తూ. కేటీఆర్ ట్విట్టర్ వేదికగా కౌంటర్ వేశారు. "రేవంత్ రెడ్డి నువ్వు కట్టుకుంటావా చీర లేదా రాహుల్ గాంధీకి కట్టిస్తావా ఎక్కడ ఇస్తున్నారు నెలకు రూ.2,500 చుపిస్తావా.. మరీ ఇన్ని పచ్చి అబద్ధాలా? తెలంగాణాలో ఉన్న 1.67 కోట్ల 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలు అడుగుతున్నారు. అంటూ రాహుల్ గాంధీ వీడియోను కూడా జత చేస్తూ కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. వంద రోజుల్లో అన్నీ చేస్తానని మాట తప్పినందుకు కాంగ్రెస్‌ను బొంద పెట్టేది తెలంగాణ ఆడబిడ్డలే.. డైలాగులేమో ఇందిరమ్మ రాజ్యం అని, చేసేదేమో సోనియమ్మ జపం, కానీ మహిళా సంక్షేమంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా వైఫల్యం. కేసీఆర్ కిట్ ఆగింది, న్యూట్రిషన్ కిట్ బంద్ అయింది, కళ్యాణలక్ష్మి నిలిచింది, తులం బంగారం అడ్రస్ లేదు. ఫ్రీ బస్సు కూడా ఓ బిల్డప్, అందులో సీట్లు దొరకవు, ముష్టి యుద్ధాలు చేసే దుస్థితి. అన్నింటినీ అటకెక్కించిన కాంగ్రెస్‌కు మహిళల ఓట్లడిగే హక్కు లేదని, చిల్లర మాటలు ఉద్దెర పనులు తప్ప నువ్వు నీ అసమర్థ ప్రభుత్వం చేసిందేమి లేదంటూ అందరికీ తెలిసిపోయింది." అంటూ ట్విట్టర్ వేదికగా కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు.

# నమ్మకానికి నమ్మక ద్రోహానికి మధ్య పోటీ

- పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ రాష్ట్రానికి ఇచ్చేందేమీ లేదు
- శంషాబాద్‌కు గోదావరి జలాలు తీసుకువస్త
- ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదే
- శంషాబాద్ కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రాజేంద్రనగర్, మే 5 (నిఘా న్యూస్):** పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడి ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చలేదని ఇప్పుడు ఓట్లు అడగడానికి ఎలా వస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో నరేంద్ర మోడిపై విరుచుకు పడ్డారు. ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి నియంతృత్వానికి పోటీ, మోసానికి, విశ్వనియతకు, పోటీ నమ్మకానికి, నమ్మక ద్రోహానికి పోటీ అన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా శంషాబాద్ లో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులను కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ రాష్ట్రానికి ఇచ్చేందిమి లేదని, అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట జరగకముందే రాష్ట్రానికి రేషన్ బియ్యంలో పసుపు కలిపి అక్షింతలుగా అని చెప్పుకుంటూ ప్రజలకు పంపిణీ చేసి మోసం చేసిందన్నారు. కారు కారా?నాకు పోయిందని అక్కడి నుండి తూకానికే వెళుతుందని అందుకే కేసీఆర్ కారు వదిలి బస్సు ఎక్కిండని కేసీఆర్ బస్సు యాత్ర తిక్కలోడు తిరునాళ్లకు వెళ్లినట్లే ఉందన్నారు. రానున్న రోజుల్లో గులాబి పార్టీలో ఒక్కరుకూడా మిగలరని హస్తం గూటికి చేరేందుకు అందరూ సిద్ధంగా ఉన్నారనీ అన్నారు. బీజేపీ నుంచి కొండను బరిలోకి దించామని వాళ్లు మాట్లాడుతున్నారని అది కొండైనా బండైనా మా కార్యకర్తలు పిండి పిండి చేస్తారని నిప్పులు చెరిగారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న మోదీ మనకు పది పైసలు ఇవ్వలేదని అన్నారు. ఓట్ల



కోసం దేవుళ్ళను అడ్డుపెట్టుకొని మన ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బిఆర్ఎస్, వాళ్లు మనల్ని మోసం చేయడానికే వస్తారని వారి మాయ మాటలను నమ్మి మోసపోవద్దని అన్నారు. వచ్చే పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని చెప్పారు. డిసెంబర్ లో జరిగినవి సెమీ ఫైనల్స్ మాత్రమే, మే 13న ఫైనల్స్ జరగబోతున్నాయని, మే 13న తెలంగాణ, వర్సెస్ గుజరాత్, ఎన్నికలు ఉన్నాయని గుజరాత్ జట్టు వైపు మోదీ, తెలంగాణ జట్టు వైపు మీ రేవంతన్న ఉన్నాడని, గుజరాత్ ను డక్ ఔట్ చేసి తెలంగాణ జట్టును గెలిపించాలని కోరారు. గెలుపు మాత్రం తెలంగాణ జట్టుదే కావాలన్నారు. చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలని శంషాబాద్ కు నిధులు తెచ్చి అభివృద్ధి చేసి గోదావరి జలాలు తీసుకువచ్చి ప్రజల దప్పికను తీరుస్తా అన్నారు. శంషాబాద్ రూపురేఖలు మార్చే బాధ్యత నాదే అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్, ఆయా డివిజన్ల అధ్యక్షులు మండల అధ్యక్షులు విలేజ్ ప్రెసిడెంట్లు డివిజన్ ప్రెసిడెంట్లు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో వినోద్‌కు ఎదురీత..!



- పార్టీలో అన్నీ తానై నడిపించినా నేడు ఒంటరిగా మిగిలారు
- ఒక్కొక్కరు కాంగ్రెస్ లో చేరుతున్న వైనం చర్చనీయాంశంగా మారింది

**కరీంనగర్, మే 5 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లాలో డిఫరెంట్ పాలిటిక్స్ కొనసాగుతున్నాయి. ఇంతకాలం పెద్ద దిక్కుగా ఉన్న నాయకునికి క్రమక్రమంగా దూరం అవుతున్నాయి పార్టీ శ్రేణులు. అధినేతతో అత్యంత సాన్నిహిత్యం ఉన్న వారిలో ఒకడిగా ఉన్న ఆ నేత ఇప్పుడు ఎదురీదుతున్న తీరుపై ఇంటా బయట చర్చ కొనసాగుతోంది. కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీలో లీడర్, క్యాడర్ మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడితే వాటిని చక్కదిద్దే బాధ్యత మాజీ ఎంపీ వినోద్ కుమార్ భుజాన వేసుకునే వారు. స్థానిక క్యాడర్ కూడా ఆయన వద్దకే వెళ్లి చెప్పుకునే పరిస్థితి ఉండేది. పార్టీకి చెందిన నాయకులకు, ఎమ్మెల్యే లేదా ఇంఛార్జికి మధ్య ఉన్న అంతరం గురించి వివరించేందుకు ఆయా సెగ్మెంట్లకు చెందిన నాయకులు వినోద్ చెప్పుకోవడం వాటిని కుమార్ కు చక్కదిద్దాలని అభ్యర్థించడం పరిపాటిగా సాగేది. నాయకుల మధ్య గ్యాప్ ఏర్పడి వర్గాలుగా విడిపోయినా వారంతా కూడా వినోద్ కుమార్ తో మాత్రం సాన్నిహిత్యంగా మెదిలే వారు. 2018 ఎన్నికల తరువాత క్యాబినెట్ కూర్పు విషయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను మెప్పించి ఒప్పించే బాధ్యత కూడా ఆయనపైనే పడింది. వేములవాడలో అభ్యర్థి మార్పు విషయంతో పాటు సిరిసిల్లకు సంబంధించిన వ్యవహారాలపై కూడా ఆయన చొరవ చూపించాల్సి వచ్చింది. హుజురాబాద్ కు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు తమపై అనుచితంగా వ్యవహరిస్తున్నారంటూ ఇంఛార్జిపై ఫిర్యాదులు చేయడం, చొప్పదండి పార్టీ నాయకత్వం సిట్టింగుపై వ్యతిరేకతను ప్రదర్శించడం వంటి అంశాల పరిష్కారంలో కూడా బోయినపల్లి వినోద్ కుమార్ ప్రమేయం కంపల్సరీ అన్నట్టుగా ఉండేది.

తాజాగా జరుగుతున్న లోకసభ ఎన్నికలు వచ్చేసరికి ఆయన పరిస్థితి అయోమయంగా మారిపోయింది. అధినేత కేసీఆర్ ఆయనపై విశ్వాసం ఉంచి మరీ టికెట్ ఇచ్చినప్పటికీ పార్టీ క్యాడర్ ఒక్కొక్కరుగా జారీ పోతున్న తీరు ఆందోళన కల్గిస్తోంది. సెగ్మెంట్ స్థాయి నుండి క్షేత్ర స్థాయి లీడర్లకు పెద్దన్నలా ఉన్న వినోద్ కుమార్ నేడు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్నారనే చెప్పాలి. రాష్ట్రంలో పార్టీ అధికారాన్ని కోల్పోవడంతో గులాభి పార్టీకి అనుకూలమైన వాతావరణం లేకుండా పోయింది. అధికారం ఉంటేనే బావుంటుందన్న నమ్మకంతో ఉన్న స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీవైపు అడుగులు వేస్తున్నారు. కొంతమంది బీజేపీలో చేరుతున్నప్పటికీ ఎక్కువ మంది మాత్రం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరేందుకే ఉత్సుకత చూపుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కరీంనగర్ కు చెందిన కార్పోరేటర్లతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సంగతి తెలిసిందే. ఇంకా వలసల పరంపర కొనసాగే అవకాశాలే ఉన్నాయన్న ప్రచారం కూడా సాగుతోంది.

తన ఎన్నికల నాటికి పార్టీ శ్రేణులంతా కలిసి పనిచేస్తారన్న ఆశతో ఇంతకాలం వారిని అక్కున చేర్చుకున్న వినోద్ కుమార్ కు చాలా మంది నాయకులు దూరం అవుతున్న తీరు ఆందోళన కల్గిస్తోంది. పార్టీని వీడుతున్న వారి గురించి అభ్యర్థి వినోద్ కుమార్ కూడా స్పందించారు. ఇలా పార్టీని వదిలివెల్లడం సరికాదంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఒకప్పుడు పార్టీ శ్రేణులకు పెద్దదిక్కుగా వ్యవహరించిన వినోద్ కుమార్ ను ఒంటిరిని చేస్తున్న తీరు మాత్రం చర్చనీయాంశంగా మారింది.

## గాడిద గుడ్ల ప్రచారం... ముఖ్యమంత్రి స్థాయికి తగదు

- రాహూల్ గాంధీ పేరుతో ఓట్లు రావని రిజర్వేషన్ల ఫేక్ వీడియోల ప్రచారం
- రాష్ట్ర ప్రజలకు ఆరు గాడిద గుడ్లు ఇచ్చిన కాంగ్రెస్
- బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి




**బాలాపూర్, మే 5 (నిఘా న్యూస్):** రాహూల్ గాంధీ పేరుతో ఓట్లు రావనీ, అమిత్ షా పేరుతో ఫేక్ వీడియోల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ తెర లేపిందని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. శనివారం సాయంత్రం బడంగ్ పేట్ కార్పొరేషన్ లో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్రం గూడ నుండి బాలాపూర్ గ్రామం వేణుగోపాల స్వామి దేవాలయం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ చరిష్మా తగ్గలేదని, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వారిచ్చిన ఆరు హామీలు నెరవేర్చనందుకు రేవంత్ రెడ్డి ఆరు గాడిద గుడ్లు ఎత్తుకుని ప్రచారం చేస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. ఈవీఎం లలో రెండవ బటన్ కమలం గుర్తుపై ఓటువేసి రెండవసారి రెండులక్షల మెజారిటీతో తనను పార్లమెంట్‌కు పంపాలని ప్రజలను కోరారు. దేశంలో స్కాంలు తప్ప కాంగ్రెస్ పార్టీ చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని అన్నారు. ముగింపు సభలో స్థానిక నాయకులు మాట్లాడుతూ దేశం నరేంద్ర మోడీ చేతిలో సురక్షితంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల నిధులతో హై వే లు, ఎయిర్ పోర్టులు, ఎరువుల కర్మాగారం, గిరిజన యూనివర్శిటీలు ఇచ్చిందని గుర్తుచేశారు. చేవెళ్ల లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించి మరోసారి కేంద్ర ప్రభుత్వ సహకారంతో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, అందెల శ్రీరాములు యాదవ్, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగే శంకర్, రామిడి మాధురి రెడ్డి, అనితా ప్రభాకర్, రమాదేవి శ్రీనివాస్, రామోజీ శ్రీశైలం చారి,ఇంద్రసేనా, సునీత గౌడ్, రాష్ట్ర నాయకురాలు బొడిగే శోభ, సీనియర్ నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, కడారి జంగయ్య, కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, నడికుడి యాదగిరి, గడ్డం వెంకటేష్, రామిడి శూర కర్ణ రెడ్డి పాల్గొన్నారు.

## ఓటు వేసిన పోలీసులు



**గోదావరిఖని, మే 5 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం గోదావరిఖని ఏసీపీ రమేష్ రామగుండం సీఐ అజయ్ బాబు రామగుండం సర్కిల్ పరిధిలోని ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్ఐ సతీష్, అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి తదితరులు ఎన్టీపీసీలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపి మాట్లాడుతూ ఎన్నికలలో విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

## పిడుగు పడి రైతు గేదె మృతి



**అడ్డగూడూరు, మే 5 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల పరిధిలో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి కోటమర్తి గ్రామానికి రైతు చిప్పలపల్లి బాలమల్లు తండ్రి నర్సయ్య (65)అక్కడే ఉన్న వారి గేదే మృతి చెందడం జరిగింది. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కిషన్ రెడ్డి తీరుపై కార్యకర్తల ఆలక..?

- ఐదేళ్లుగా కార్యకర్తల మంచి చెడులను పట్టించుకోని కేంద్ర మంత్రి
- ఎన్నికల సందర్భంగా క్యాడర్ పై ప్రేమ ఒలకబోస్తున్న కేంద్రమంత్రి
- పలకరింపులు సెల్ఫీలతో మచ్చిక చేసుకునే ప్రయత్నం..!



**అంబర్ పేట, మే 5(నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల సందర్భంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి పార్టీ క్యాడర్ లో నెలకొన్న నిరసన సెగ తలనొప్పిగా మారింది. పార్టీ గెలుపుకు ప్రధాన కారకులయ్యే క్యాడర్లో అలకలు అభ్యర్థికి ఇబ్బందిగా మారాయి. అయితే ఐదేళ్ల క్రితం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించారు. ఎంపిగా గెలిచిన కిషన్ రెడ్డికి బిజెపి అధిష్టాన వర్గం కేంద్ర మంత్రిగా పదవి బాధ్యతలను కట్టబెట్టింది. ఎప్పుడైతే కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించారో నాటి నుంచి పార్టీ క్యాడర్ కు దూరమవుతూ వచ్చినట్లువిమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రిని కలవడానికి పార్టీ సీనియర్ కార్యకర్తలు బర్కత్ పురాలోని కిషన్ రెడ్డి ఇంటికి వెళ్లిన,ఢిల్లీలో కలవడానికి వెళ్ళిన ఆయన వారితో ముందులాగా మాట్లాడే వారు కాదని ఆరోపణలు వచ్చాయి. పలు సందర్భాల్లో సీనియర్ కార్యకర్తలు తమ సొంత పనులపై ఢిల్లీకి వెళ్లినప్పుడు కిషన్ రెడ్డిని కలవడానికి ప్రయత్నించగా ఆయన చూసీ చూడనట్లు వ్యవహరించారనే విమర్శలు వచ్చాయి. ఎంతో కష్టపడి గెలిపించుకున్న నాయకుడు తమకు అందుబాటులో లేకపోవడం,తమ పనులు చేయక పోవడంతో పార్టీ క్యాడర్‌లో నిరసన గళం వెల్లువెత్తింది.

సీనియర్ నాయకుడు,మాజీ కార్పొరేటర్ వెంకటరెడ్డితో పాటు మరికొందరు నేతలకు సైతం కేంద్ర మంత్రి హోదాలో ఉన్న కిషన్ రెడ్డిని కలవడానికి వెళ్లగా ఆయన వారికి సమయం ఇవ్వక పోవడంతో చాలామంది బిఆర్ఎస్ పార్టీలోకి జంప్ చేశారు. అలాగే కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన అంబర్ పేటలో అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోలేక పోయారు. తీరా ఐదేళ్లు గడిచి లోక్ సభ ఎన్నికలు రావడంతో కిషన్ రెడ్డికి పార్టీ క్యాడర్ గుర్తుకొచ్చిందనే విమర్శలు వస్తున్నాయి. ఐదేళ్లుగా పార్టీ క్యాడర్‌తో ఎడమొహం పెడమొహంగా ఉన్న కిషన్ రెడ్డి కార్యకర్తలను మచ్చిక చేసుకుని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఆయన లేని ప్రేమను ఒలుకబోస్తూ ఎన్నడు లేని విధంగా వారి దగ్గరికి వెళ్లి ఆప్యాయతగా పలకరించి సెల్ఫీలు దిగడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు తమ మొహం చూడడానికి ఇష్టపడని, పలకరిస్తే పలకని కిషన్ రెడ్డి తీరా ఎన్నికల సందర్భంగా తమతో మంచిగా వ్యవహరించడం పట్ల కార్యకర్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమను కష్టకాలంలో పట్టించుకోని నాయకుడు ఎన్నికల సందర్భంగా ఇప్పుడు ప్రేమ వలకబోయడం పట్ల కార్యకర్తలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన కొంతమంది కార్యకర్తలు పైపైకి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నా, లోలోపల కిషన్ రెడ్డి తీరుపై గుర్రుగా ఉన్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా క్యాడర్ అలకపై ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా బిజెపి అధిష్ఠాన వర్గానికి సమాచారం అందించినట్లు తెలిసింది.

## తుంగతుర్తి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

### పట్నం సునీత రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



మేడిపల్లి, మే 5 (నిఘా న్యూస్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో 2, 5 వ వార్డులలో కార్పొరేటర్లు స్వరూప సుభాష్ నాయక్, బొడిగె స్వాతి గౌడ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి రవి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. వారి వార్డులలోని కార్యాలయాల వద్ద భారీ ఎత్తున ప్రజలు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి పాల్గొని కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించటం జరిగింది. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు, రేవంతన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, స్థానికంగా ఉన్న ప్రజల కష్టాల ఎస్ ఎన్ డి పి పనులు, మేడిపల్లి నుండి వేస్తున్న ఉప్పల్ కారిడార్ పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పనులు పూర్తి అయ్యేలా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ల సహాయంతో పూర్తి అయ్యేలాగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు అమర్ సింగ్, బుచ్చి యాదవ్, యాసారం మహేష్, కో ఆప్షన్ మెంబర్లు, బోడిగె రాందాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, నగేష్, రమేష్, పాశం రాజు, దేశవోని శ్రీనివాస్ గౌడ్, మజర్, నాగరాజు, ఉదయ్ రాజ్ గౌడ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ, అమర్ నాథ్, శ్రీను నాయక్,పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు శారదా గౌడ్, నంధిత గౌడ్ పలు కాలనీల ప్రెసిడెంట్ లు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ ఉద్యమాల మార్గదర్శి కారల్ మార్క్స్

### 206వ జయంతి సభలో పోటు ప్రసాద్

**ఖమ్మం, మే 5(నిఘా న్యూస్):** ప్రపంచ గతిని మార్చిన మహోన్నత సిద్దాంతకర్త కారల్ మార్క్స్ అని ఆయన సిద్ధాంతం అసమానం అజరామరమని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. శాతాబ్దాల క్రితం శ్రమ, ఉత్పత్తి,పెట్టుబడి పాలకులు, పాలితుల గురించి ప్రజలకు తెలియజేప్పి ప్రజలను చైతన్యవంతుల్ని చేసిన వ్యక్తి కారల్ మార్క్స్ ఇప్పటికీ ప్రపంచ ఉద్యమాలకు చోదక శక్తిగా పనిచేస్తున్నారని పోటు తెలిపారు.కారల్ మార్క్స్ 206వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ సమానత్వం స్వేచ్ఛా, సౌభ్రాతత్వం మొదలైన వాటిని వర్గ దృక్పదం నుంచి అర్థం చేసుకోవాలని ఈ వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చి మొట్ట మొదటి వ్యక్తి కారల్ మార్క్స్ అన్నారు. పాలకులు ఎప్పుడు పెట్టుబడీదారుల వైపు నిలుస్తారని, శ్రమజీవులు పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవాలని చెప్పి ప్రపంచ వ్యాపితంగా శ్రమజీవులను కార్యోన్ముకులను చేసిన చైతన్యశీలి మార్క్స్ అన్నారు. తన గ్రధం దాస్ కాపిటల్ ద్వారా ప్రపంచ ఆర్థిక విధానాలను పెట్టుబడీ దారి దేశాల పతనాన్ని వివరించారని ప్రపంచం ఆర్థిక సంక్షోభంలో కూరుక పోయి నప్పుడు పెట్టుబాదీ వర్గ మేధావులు సైతం దాస్ కాపిటల్ను అధ్యయం చేశారని ప్రసాద్ తెలిపారు.ప్రజాస్వామ్యదేశాలలో సైతం అవినీతి పాలనలోను, రాజ్యాంగ బద్ధ సంస్థలలోను పెరిగి ప్రజల్లో తిరుగుబాటు వస్తుందని మార్క్స్ చెప్పిన సిద్ధాంతాన్ని ప్రసాద్ గుర్తుచేశారు. భారతదేశంలో ప్రసుత్తం అవీనతి తారాస్థాయికి చేరిందని మార్పు అనివార్యమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శివర్గసభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మినారాయణ, తాటి నిర్మల, పగిడిపల్లిఏసు, నానబాల రామకృష్ణ, ఇటఇటికా రామకృష్ణ, పట్టణ నాయకులుయానాలి సాంబశివరెడ్డి, బి.శ్రావణ్ చానా, మేకల రవి, చందులాల్,శివ, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో పలుచోట్ల వర్షాలు



**ఏటూరు నాగారం మే 5 (నిఘా న్యూస్)** ములుగు జిల్లా లోని పలు ప్రాంతాలలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. దీనితో కొన్ని రోజుల నుండి అధిక ఉష్ణోగ్రతతో అల్లాడుతున్న ప్రజలకు ఒక్కసారిగా మబ్బులు చల్లబడి వర్షం కురవడంతో ప్రజలలో కాస్త ఉపశమనం లభించగా కొన్ని మండలాలలోని గోవిందరావుపేట, ఏటూరు నాగారం, మంగపేటలలో వేసంగి వరి కోతలు పూర్తి కాకపోవడంతో వరి పైరు ఈదురు గాలులకు నేలకొరిగి రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం లేక పోలేదు. అంతేకాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం రాశులు, కల్లాల వద్ద మిర్చి తడుస్తున్నాయని రైతులు పరుగులు తీశారు.

## 11 రకాల గుర్తింపు కార్డులతో... ఓటు హక్కు వినియోగించు కోవచ్చు




**విశాఖపట్నం, మే 5 (నిఘా న్యూస్)** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన మే 13న జరిగే పోలింగ్లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని విశాఖపట్నం జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డు బ్యాంకు,తపాలా శాఖ జారీ చేసిన పాస్ పుస్తకం, పాస్పోర్టు ఫోటోగ్రాఫ్ ఉన్న పింఛన్ డాక్యుమెంట్ ఏ ఒక్కటైనా ఉపయోగించి ఎన్నికల్లో ఓటు వేయవచ్చని తెలిపారు.

## ఇటుక బట్టీల నిర్వహణపై చర్యలేవి..?


### రహదారుల పక్కనే నిర్వహిస్తున్నా పట్టించుకోని అధికారులు
### ఇటుకలను కాల్చే పొగతో తీవ్ర ఇబ్బందులు



**దమ్మపేట, మే 5 (నిఘా న్యూస్)** దమ్మపేట మండలంలో ఇటుక బట్టీల నిర్వహణ ఇష్టానుసారంగా సాగుతున్నాయి, జాతీయ రహదారుల పక్కన పచ్చటి పంట పొలాల మధ్య ఇళ్ల మధ్యన ఇష్టానుసారంగా ఎటువంటి నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు, రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇటుకలను కాల్చడం వల్ల కాల్చడం ద్వారా వచ్చే పొగ వలన ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దమ్మపేట మండల కేంద్రంలోని మల్లారం గ్రామంలో ఇళ్ల మధ్య ఇటుక బట్టిలు నిర్వహిస్తున్నారు, మందలపల్లి, గాంధీనగర్ ప్రాంతంలో నిర్వహించే వాటిపై పెద్దగా చెప్పనవసరం లేదు, జాతీయ రహదారి పక్కన ఎటువంటి పర్మిషన్లు లేకుండా సాగుతున్నాయి, ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇటుక బట్టీలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజల బాధలు అర్థం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు, చర్యలు తీసుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని పలువురు హెచ్చరిస్తున్నారు.

## వివాదాస్పదమైన సిఐ జన్మదిన వేడుకలు

### విచారణకు ఆదేశించిన మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్



**హైదరాబాద్, మే 5 (నిఘా న్యూస్):** దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి పై బర్త్ డే పార్టీలు చేసుకోవడం నిషేధమని చెప్పిన మాదాపూర్ సిఐ గడ్డం మల్లేష్ నిబంధనలో ఉల్లంఘించి ఆయనే తన స్నేహితులతో కలిసి ఆ బ్రిడ్జి పైనే పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం వివాదాస్పదంగా మారింది. ఇటీవల మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సీఐ మల్లేష్ బ్రిడ్జిపై ఫోటోలు దిగడం, పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం నిషేధమని, అలా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అయితే ఇటీవల సిఐ మల్లేష్ నిబంధనలను అతిక్రమించి దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై తన స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చర్చనీయాంశమైంది.దీనికి సంబంధించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే సీఐ మల్లేష్‌తో పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న వారు వివిధ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్నట్లు తెలిసింది. మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. ఇదిలా ఉండగా తాము కేబుల్ బ్రిడ్జిపై పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, పక్కనే ఫుట్ పాత్ పై వేడుకలను జరుపుకున్నామని సీఐ గడ్డం మల్లేష్ వివరణ ఇచ్చారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com